పెన్ పవర్
తెలంగాణ రౌండప్




# రెవెన్యూ కేసునమోదు...
# 'సిఎంసి' సీజింగ్‌లు...

- బాచుపల్లి పియస్‌లో 30 జనవరి 2026న ఆర్ఐ బానుచందర్ ఫిర్యాదు..
- పర్మిషన్ రద్దుకోసం లేఖరాసిన రెవెన్యూ..! 2 నెలలుగా మున్సిపల్ కాలయాపన..
- నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగానికి సమాచారం..
- 25 మార్చి 2026న గ్రీన్ మ్యాట్‌పైనే సీజ్ చేసిన నిజాంపేట్ టౌన్‌ప్లానింగ్..
- 5 మే 2026న (మొన్న) రంగులేసిన తర్వాత మళ్ళీ 'సిఎంసి' సీజ్..

అప్పుడు టిజి-బిపాస్- ఇప్పుడు బిల్డ్‌నవ్ చట్టాలు కఠినమైనవేనా..? భూ పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందా..? రెండు శాఖల అధికారుల సమన్వయ లోపమా..? లేక పరోక్షంగా సహకరిస్తున్నారా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. అందుకు కారణాలు లేకపోలేదు..! ప్రభుత్వ భూమి ఆక్రమణతో నిర్మించిన భవన యజమానిపై, ఈ ఏడాది జనవరి 30న(దాదాపు 3 నెలలు) బాచుపల్లి రెవెన్యూ అధికారులు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుకు ఫిర్యాదు చేసినట్టు ఎఫ్ఐఆర్ నెంబర్:106/2026 తేదీ:30-01-2026 స్పష్టతను ఇస్తున్నాయి.. పర్మిషన్ రద్దు కోసం రెవెన్యూ అధికారులు, నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసికి లేఖ రాసినట్టు.. రెవెన్యూ-మున్సిపల్ నిజమేనని చెపుతున్నారు.. పర్మిషన్ రివోక్ చేయమని 2 నెలల క్రితమే పై అధికారులకు రిక్వెస్ట్ లెటర్ సమర్పించినట్లు టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చెబుతున్నదే.. టెక్నాలజీ ఇంతగా పెరిగిన ఈరోజుల్లో ఎందుకింత కాలయాపన..? 'డూ ప్రోసెస్ ఆఫ్ లా' అన్న అంశాన్ని అనుసరిస్తున్నారా..? లేక ఏమైనా సిఫార్సులతో అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారా..? అన్న అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి..

దుండిగల్, పెన్ పవర్, మే 7:

- 109 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం.. నిరాటంకంగా పనులు ..!
- బయట రంగులు- లోపల పనులపై అనుమానాలు..?
- తగుదునమ్మా అన్నట్టు మరోసారి (2వసారి) 5 మే 2026న మళ్ళీ సీజ్..

ప్రభుత్వ భూములపై ఆక్రమణలు.. అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా నిర్మాణం కొనసాగించడం వెనుక ఆంతర్యం..? ఏమిటన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కేసు దర్యాప్తు ఎలా మలుపు తీసుకుంటుందో చూడాలి.. ప్రభుత్వ భూమిలో గుడ్డిగా మున్సిపల్ పర్మిషన్‌లు మంజూరు చేశారా..? రెవెన్యూ లేఖ రాసినా.. అనుమతుల రద్దుకు మున్సిపల్ చర్యలు మొరాయిస్తున్నాయా..?

## చర్యలు సక్రమమే..! పనుల కొనసాగటం పైనే అనుమానాలు..

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి పరిధి మధురానగర్ కాలనీలో, సాయి అవెన్యూ అపార్ట్‌మెంట్‌కు చెందిన మహేంద్ర కుమార్ చౌధరీ అనే వ్యక్తి, సర్వే నెం.109 ప్రభుత్వ భూమిలో అక్రమంగా భవన నిర్మాణం చేపట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి.. రెగ్యులర్ తనిఖీలలో భాగంగా, ఈ అక్రమ నిర్మాణం గుర్తించిన రెవెన్యూ అధికారులు పలుమార్లు పనులు ఆపాలని సూచించినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.. నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని, బాచుపల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) కె.భాను చందర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.. 30 జనవరి 2026న ఉదయం 10 గంటలకు బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు సమర్పించారు. ఆయన ఫిర్యాదు ప్రకారం, నిజాంపేట్ గ్రామంలోని సర్వే నంబర్ 109 ప్రభుత్వ భూమిగా నమోదై ఉందని, అందులోనే ఈ అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు..ఈ ఫిర్యాదు ఆధారంగా బాచుపల్లి పోలీసులు కేసు నెంబర్: 106/2026 తో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) సెక్షన్ 329(3), 324(3) కింద కేసు నమోదు చేశారు..

మేడ్చల్ జిల్లా బాచుపల్లి రెవెన్యూ పరిధిలోని నిజాంపేట్ సర్వే నెం.109 ప్రభుత్వ భూమిలో అక్రమ భవన నిర్మాణంపై రెవెన్యూ కేసు నమోదుకు ఫిర్యాదు చేశారు.. మరోవైపు సదరు బిల్డింగ్‌కు నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం నుండి మంజూరైన అనుమతుల రద్దుకు రెండు నెలలుగా కాలయాపనపై పలు అనుమానాలకు తావిస్తోంది.. రెండు శాఖలు (రెవెన్యూ-మున్సిపల్) అధికారులు, ఎవరి స్థాయిలో వాళ్ళు చట్టపరమైన చర్యలు చేపట్టినా..! సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేదని స్పష్టమవుతోంది.. చర్యలు మొదలైన సమయంలో స్లాబ్‌లు మాత్రమే ఉన్నాయనే ఆరోపణలు ఉండగా.. అధికారుల పర్యవేక్షణ లేమితో, ప్రస్తుతం, బయట రంగులు లోపల పనుల స్థాయికి నిర్మాణం చేరుకుంది.. ప్రభుత్వ భూమి పరిరక్షణకు నిత్యం ఫీల్డ్‌లో తిరిగే రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.. అక్రమ నిర్మాణాల నియంత్రణకు, పర్యవేక్షణకు టౌన్‌ప్లానింగ్ విభాగం నుండి చైన్‌మెన్‌లు ఉన్నారు.. ఇంతమంది సిబ్బంది ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణ దారుడు, అధికారుల కళ్ళుగప్పి నిర్మాణం పూర్తిచేశాడా..? అధికారుల సౌజన్యంతోనే, అక్రమ నిర్మాణం తుది దశకు వచ్చిందా..? అన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి..

నిజాంపేట్ సర్కిల్-58 సిఎంసి సీజ్ చేసిన నాటి ఫొటోలు..




నిజాంపేట్ సర్వే నెం.109 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం..సీజ్.. పాతచిత్రం




2026 మే 5న రెండవ సారి సీజ్ చేసిన టౌన్‌ప్లానింగ్..

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీ.వి.ఆనంద్‌కు, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావంకోల్ సాయికిరణ్ గౌడ్, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన సమర్థ నాయకత్వం కొనసాగాలని ఆకాంక్షించారు..

పెన్ పవర్ న్యూస్
కుత్బుల్లాపూర్, మే 7..



## నేడు కొడంగల్‌కు సీఎం రేవంత్.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో పర్యటించనున్నారు. 2026 మే 8వ తేదీన (శుక్రవారం) ఆయన కొడంగల్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.
కొడంగల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు సీఎం రేవంత్.అదే విధంగా పట్టణంలో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసే బహిరంగ సభకు హాజరై ప్రసంగించనున్నారు.

# కరీంనగర్‌లో టెన్షన్.. టెన్షన్...

**కరీంనగర్ పెన్ పవర్: :** తెలంగాణలో నేతల మాటలు శృతి మించుతున్నాయి. ఈ మాటల మంటలు కారణంగానే కరీంనగర్‌లో ఉద్రికత పరిస్థితులు నెలకొన్నాయి. బండి సంజయ్, కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డి మధ్య మాటల తూటాలు, సవాళ్ల పర్వం సాగుతోంది. ఇది కాస్త దాడుల వరకు వెళ్లింది. బీఆర్ఎస్ నేతల మాటలకు ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు దాడులకు దెగబడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడి చేశారు. ప్రెస్ మీట్ జరుగుతుండగానే బీజేపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. కౌశిక్ రెడ్డి కారును ధ్వంసం చేశారు. రేవంత్, కేటీఆర్ కుమ్మక్కు అయ్యారని అందుకే కాళేశ్వరం సహా ఏ కేసులు కూడా ముందుకు కదలడం లేదని బండి సంజయ్ ఆరోపించారు. దీనిపై కేటీఆర్ కౌంటర్ ఇస్తూ ఎవరు ఎవరితో కుమ్మక్కు అయ్యారో తమకు తెలుసని అన్నారు. చాలా విషయాలు తమ వద్ద ఉన్నాయని సమయం వచ్చినప్పుడు అన్నింటినీ బయటపెడతామన్నారు. ఎవరికి ఎవరు సహాయ మంత్రిగా ఉన్నారో తేలుస్తామని అన్నారు. కచ్చితంగా ఒక్కో విషయం వెలుగులోకి వస్తుందని అన్నారు. దీనిపై బండి సంజయ్ ప్రెస్‌మీట్ పెట్టి కేటీఆర్‌పై తీవ్ర పదజాలంతో దూషించారు. మనిషి పుట్టక అంటూ అసభ్యంగా మాట్లాడారు. కరీంనగర్‌లో పూర్తిగా కేటీఆర్‌ను తిరగనివ్వబోమని అన్నారు. తనపై చేసిన ఆరోపణలు రుజువులు చూపించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ మత్తులో ఏదేదో మాట్లాడుతున్నారని దునుమాడారు. దీనికి బీఆర్ఎస్ కౌంటర్ ఇచ్చింది. డ్రగ్స్ వాడే అలవాటు బండి సంజయ్‌కు ఉందని అన్నారు. ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. తంబాకు, డ్రగ్స్ తినే అలవాటులో బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ దాడిని తట్టుకోలేకపోయిన బీజేపీ శ్రేణులు ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై దాడికి తెగబడ్డారు. లోపల ప్రెస్ మీట్ జరుగుతున్న టైంలోనే విధ్వంసం సృష్టించారు. దాడులపై పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై బీజేపీ, కాంగ్రెస్ కలిపి హత్యాయత్నం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యేపైనే ఈ స్థాయిలో దాడులు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. తనను చంపేందుకు ఇప్పటికే రెక్కీ నిర్వహించారని ఇదే విషయాన్ని ఉదయం పెట్టిన ప్రెస్ మీట్‌లో చెప్పానని అన్నారు. అదే ఇప్పుడు కనిపించిందన్నారు. తనను చంపేందుకు కత్తులు, బాంబులు, రాడ్లతో వచ్చారని అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దారి తప్పిందని చెప్పడానికి వరుసగా జరుగుతున్న ఘటనలే ఉదాహరణ అని అన్నారు. దాడులు చేసిన వారిపై కఠినంగా



శిక్షించాలని పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. వారిని వెంటనే రిమాండ్‌కు తరలించాలని అన్నారు. తాను ఎవరినీ రెచ్చగొట్టలేదని అన్నారు. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తాము రియాక్ట్ అయ్యామని అన్నారు.

**పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్**

కరీంనగర్‌లో టెన్షన్ టెన్షన్. మాటలు హద్దు దాటి దాడుల వరకు వెళ్లాయి. పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్టు చేసి తరలించారు. దీనిపై ఆయన మండిపడ్డారు. దాడులు చేసిన వారిని వదిలేసి తనను అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అరెస్టుకు ముందు ప్రెస్‌మీట్ పెట్టిన కౌశిక్ రెడ్డి రేవంత్, బండి సంజయ్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కరీంనగర్‌లో తుపాకి సంస్కృతి పెరుగుతుందని ప్రశ్నించామని అందుకే బండి సంజయ్, రేవంత్ రెడ్డి కలిసి తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తాను ఎప్పుడూ ఎవరినీ రెచ్చగొట్టలేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే దానికి తమ పార్టీ నుంచి కౌంటర్ ఇచ్చామన్నారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నారని కామెంట్ చేయడంతోనే తాము కూడా బండి సంజయ్‌పై అనుమానం వ్యక్తం చేశామన్నారు. అలా తంబాకు, డ్రగ్స్ కలిపి తీసుకోవడం వల్లే తలపై జుట్టు ఊడిపోయిందని అన్నట్టు చెప్పారు. వారు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తే దాడులు చేస్తారా అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని అన్నారు. అందుకే ఎమ్మెల్యేగా తనపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉన్న తనకే రాష్ట్రంలో రక్షణ లేకుంటే సామాన్యుడి పరిస్థితి ఏంటని నిలదీశారు. ఇలాంటి వారికి అధికారం కట్టబెడితే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందన్నారు. వాళ్లా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావును తిట్టొచ్చు కానీ తాము మాత్రం కౌంటర్ ఇవ్వకూడదా అని ప్రశ్నించారు. తనపై జరిగిన దాడిలో ప్రభుత్వ హస్తం కూడా ఉందన్నారు కౌశిక్ రెడ్డి. ఉదయం పెట్టిన ప్రెస్‌మీట్‌లో తనపై హత్యాయత్నం జరుగుతుందని చెప్పానని అన్నారు. దీని కోసం రెక్కీ నిర్వహిస్తున్నారని కూడా వెల్లడించారని వివరించారు. చెప్పినట్టుగానే తనపై రాడ్లు, కత్తులు, బాంబులతో వచ్చి దాడికి తెగబడ్డారని ఆరోపించారు. తన కార్యకర్తలకు గాయాలు అయ్యాయని, తన కారు ధ్వంసమైందని చెప్పారు. పోలీసులకు కూడా గాయాలు అయినట్టు వెల్లడించారు. దాడికి పాల్పడిన వారిపై అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలన్నారు. అయితే ఇక్కడ దాడి చేసిన వారిని వదిలేసి తనను అరెస్టు చేయడంపై మండిపడ్డారు.

# నేను ఆ రోజు బ్రోతల్ కీపర్‌గా వెళ్లా..

**రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా..': మల్కాజిగిరి సీపీ సుమతి**

**హైదరాబాద్ పెన్ పవర్: :** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి చేపట్టిన సాహసోపేతమైన స్టింగ్ ఆపరేషన్లు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల అర్ధరాత్రి వేళ సాధారణ మహిళగా రోడ్డుపై నిలబడి వేధింపులకు పాల్పడుతున్న 40 మంది పోకిరీలను పట్టుకున్నారు. గతంలోనూ తన ప్రాణాలకు తెగించి హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠాలను ఎలా మట్టుబెట్టారో ఆమె ఓ యూట్యూబ్ ఛానెల్‌తో పంచుకున్నారు. పోలీసు డ్రెస్సులో మాత్రమే కాకుండా.. సాధారణ పౌరురాలిగా మారి నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న ఈ ఐపీఎస్ అధికారిణి ప్రస్థానం నేటి యువతకు నిజంగా స్ఫూర్తిదాయకం.సీనియర్ ఐపీఎస్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాఫిక్‌గా మారారు. దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఓ సాధారణ మహిళగా ఆమె స్రీకెట్ ఆపేరషన్ చేపట్టారు. ఆపరేషన్‌లో భాగంగా అర్ధరాత్రి రోడ్డుపై నిలబడిన ఆమెను దాదాపు 40 మంది పోకిరీలు వేధింపులకు పాల్పడ్డారు. జుగుప్సకరమైన మాటలతో ఇబ్బందులకు గురి చేశారు. వారందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయితే సుమతి ఇలా ఫీల్డ్ ఆపరేషన్లు చేపట్టడం ఇదే తొలిసారు కాదు. ఆమె గతంలోనూ ఇలాగే సీక్రెట్ ఆపేరషన్లు చేపట్టి అమ్మాయిల అక్రమ రవాణా, వేధింపులకు గురి చేస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2004 సమయంలో హైదరాబాద్ కూకట్‌పల్లిలో అమ్మాయిలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ఓ ముఠా ఆట కట్టించారు. ఆ రోజు ఏం జరిగింది..? ఎలా ఆ ముఠాను పట్టుకున్నారనే విషయాలను ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అమ్మాయిలతో ట్రాఫికింగ్ చేస్తున్నారన్న సమాచారంతో అప్పట్లో ఓ స్టింగ్ ఆపరేషన్ చేపట్టాం. హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల రైడ్ చేశాం. చివరగా.. కూకట్‌పల్లి, చందానగర్ ఏరియాలో మాకు ఓ ఇన్ఫర్మేషన్ దొరికింది. అమ్మాయిలను రొంపిలోకి దింపుతున్న




వాళ్లను పట్టుకునేందుకు నేను కూడా ఓ బ్రోతల్ కీపర్‌లాగా వెళ్లాలనుకున్నా. మేం చేసిన ఆపరేషన్‌లో అదొక భాగం. దీంతో నేను బిజినెస్ చేసేవాళ్ల దగ్గరకు వెళ్లా. వెళ్తూ వెళ్తూ వెపన్ పెట్టుకున్నా. అమ్మాయిలను సప్లయ్ చేసేవాళ్ల ఆటో ఎక్కి కూకట్‌పల్లి నుంచి బయల్దేరాం. అలా వెళ్తున్న క్రమంలో నన్ను ఫాలో అవుతున్న ఇద్దరు ఎస్సైల వెహికల్ మిస్ అయిపోయింది. చివరకు నన్ను ఓ బ్రోకర్ అమ్మాయిలను ట్రాఫికింగ్ చేసే చోటుకు తీసుకెళ్లారు.అక్కడ లావుగా ఉన్న ఉ ముగ్గురు లేడీస్ ఉన్నారు. వారితో మాట్లాడటానికి వచ్చిన మరికొందరు అమ్మాయిల సప్లయర్స్ కూడా ఉన్నారు. ఇది చాలా సినిమాటిక్‌గా ఉంది. నన్ను చూసి వాళ్లకు డౌట్ వచ్చింది. ఇంత యంగ్ ఉంది నిజంగానే బ్రోకరా..? అని సందేహించారు. కానీ నేను వాళ్లను చాలా తెలివిగా నమ్మించాను. నేను ఆర్గనైజర్‌గా అక్కడకు వెళ్లి.. నా దగ్గర 10 మంది అమ్మాయిలు ఉన్నారని చెప్పా. దాంతో వాళ్లలో ఒకడు మీ లోకెషన్ దగ్గరకు తీసుకెళ్లమని బలవంతపెట్టాడు. ఇప్పుడు కాదు..15 రోజుల తర్వాత కాంటాక్ట్ అవుతా అని చెప్పా. అయినా వాళ్లు ఇప్పుడే కాంటాక్ట్ ఇవ్వాలని చెప్పటంతో వారికి అనుమానం రాకుండా వారితో పాటే ఆటోలో ఎక్కి బయల్దేరాం. అలా తిరిగి కూకట్‌పల్లి వరకు వచ్చాం. పోలీసులకు నాకు కాంటాక్ట్ లేదు. సైట్‌లోకి ఎవరూ రాలేదు. దాంతో రెండు నిమిషాల్లో ఫోన్ చేసుకొని వస్తానని సినిమాల్లో చూపించిన మాదిరిగా బురిడీ కొట్టించి మా వాళ్లను అక్కడకు పిలిపించా.అమ్మాయిలను సప్లయ్ చేసే ఆర్గనైజర్లు, ఆ ముఠా సభ్యులు దొరికిపోయారు. కానీ ఆ రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా. ఏ మాత్రం తేడా వచ్చినా.. నేను సేవ్ అవ్వలేను.. డిపార్ట్‌మెంట్ ఇబ్బందుల్లో పడుతుంది. కానీ నా దగ్గర వెపన్ ఉండటమే నా ధైర్యం. అమ్మాయిలు ఏ సమయంలోనైనా ధైర్యంగా ఉండాలి. మనల్ని మనం కాపాడుకునేందుకు ప్రయత్నించాలి. కాలేజీలో చదువుకునే సమయంలో నేను కూడా చాలా సార్లు వేధింపులకు గురయ్యా. కానీ ధైర్యంగా ముందుడుగా వేయాలి. తల్లిదండ్రులు కూడా అమ్మాయిల్లో ధైర్యాన్ని నూరిపోయాలి.' అని సీపీ సుమతి వెల్లడించారు.

# విద్యార్థులకు రేవంత్ సర్కార్ తీపి కబురు..

**హైదరాబాద్ హైదరాబాద్ పెన్ పవర్:** భుత్వం విద్యా రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. 2026-27 విద్యాసం వత్సరం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ముందుగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకే నిధుల విడుదలలో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఏ ఏడాది ఫీజులు ఆ ఏడాదే చెల్లించేలా ఎస్సీ సంక్షేమ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మరోవైపు.. విద్యా వ్యవస్థలో సంస్కరణల నేపథ్యంలో ఇంటర్ అడ్మిషన్ల షెడ్యూల్‌ను బోర్డు తాత్కాలికంగా రద్దు చేసింది.తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్న ఫీ రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు 2026-27 విద్యాసంవత్సరం నుండి కొత్త విధానాన్ని తీసుకురాబోతోంది. ఇందుకోసం సంక్షేమ శాఖల నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమ శాఖ పలు కీలక ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ కొత్త విధానం ప్రకారం ఫస్ట్ కమ్ – ఫస్ట్ సర్వ్ పద్ధతిలో అంటే ఎవరు ముందుగా దరఖాస్తు చేసుకుంటే వారికే నిధుల విడుదలలో తొలి ప్రాధాన్యత లభిస్తుంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం.. ఒక విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను మరుసటి ఏడాది చెల్లించే ఆనవాయితీ ఉంది. దీనివల్ల విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దీనిని అధిగమించేందుకు ఇకపై ఏ విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను అదే ఏడాదిలో పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఏటా సుమారు రూ.2,300 కోట్ల నుంచి రూ.2,400 కోట్ల వరకు ఉండే ఈ నిధులను ఒకేసారి విడుదల చేయాలా? లేక విడతల వారీగా ఇవ్వాలా? అనే అంశంపై స్పష్టమైన టైమ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో.. అడ్మిషన్లు ప్రారంభమయ్యేలోపే ప్రభుత్వం దీనిపై పూర్తి స్పష్టత ఇవ్వనుంది.ఇదిలా ఉండగా.. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి విద్యార్థులకు షాక్ ఇస్తూ అడ్మిషన్ల షెడ్యూల్‌ను తాత్కాలికంగా రద్దు చేసింది. మే 4న విడుదల చేసిన అడ్మిషన్ల సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకుంటున్నట్లు బోర్డు కార్యదర్శి ప్రకటించారు.

# తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు

## రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్

## తమిళనాడు గవర్నర్ తీరుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర అసంతృప్తి

**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు ప్రజలు టీవీకేకు ఇచ్చిన తీర్పును గవర్నర్ అగౌరవపరుస్తున్నారు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న గవర్నర్ ? ప్రజాతీర్పును గౌరవించి తీరాలనిటీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారుగాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించకపోవడం దురదృష్టకరం గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేట్లు ఉంది గవర్నర్ తీసుకుంటున్న నిర్ణయాలు ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయని అనుమానాలు కలుగుతున్నాయిసింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్, బొమ్మై కేసు సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయి గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా ? లేక రాజ్యాంగానికి వ్యతిరేఖంగా ప్రవర్తించాలని ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారా? తమిళనాడులో గవర్నర్ ద్వారా పాలించాలని బీజేపీ చూస్తోంది ? 59 సంవత్సరాల ద్రావిడ పార్టీల పాలనకు ప్రజలు చెక్ పెట్టిన మార్పును అడ్డుకోవడానికి గవర్నర్‌ను ఆయుధంగా వాడుకుంటోందికాంగ్రెస్ మద్దతు ప్రకటించిన తర్వాత కూడా అవకాశం ఇవ్వకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం గవర్నర్ కేరళ పర్యటన పేరుతో మరింత జాప్యం చేయడం యాదృచ్ఛికం కాదు ? కుట్ర రాజకీయాల్లో భాగమే విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టిచేతులతో తిరిగిరావడం చూస్తే ? గవర్నర్ రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ గేట్‌కీపర్ అని స్పష్టమవుతోంది రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామమాత్రమే ? విచక్షణాధికారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం అని విమర్శించారు. కోట్ల మంది ఓట్లు వేసి విజయ్ పార్టీని గెలిపిస్తే ? వారి కలలను గవర్నర్ రాజ్‌భవన్‌లో బంధించడం ప్రజాస్వామ్యానికి మచ్చ గవర్నర్ పదవి రాజ్యాంగ పదవి ? దాన్ని బీజేపీ రాజకీయ పావుగా వాడుకుంటే దేశంలో ఫెడరల్ వ్యవస్థకే ప్రమాదం అని అన్నారు.

# జూన్ 8న హైదరాబాద్‌లో చేప ప్రసాదం పంపిణీ..

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో ఏటా ఇచ్చే చేప ప్రసాదం పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఈ ఏడాది జూన్ 8వ తేదీన బత్తిని కుటుంబం ఈ మందును పంపిణీ చేయనుంది. ఆస్తమా, శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడే వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భారీగా జనం వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.చేప మందు పంపిణీ కార్యక్రమం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనుంది. మృగశిర కార్తె సందర్భంగా బత్తిని హరినాథ్ గౌడ్ వారసులు ఈ సేవను అందిస్తారు. వేలాది మంది వచ్చే అవకాశం ఉన్నందున ఎగ్జిబిషన్ మైదానంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రసాదం కోసం వచ్చే వారు ముందుగానే వేదిక వద్దకు చేరుకోవడం మంచిది.దశాబ్దాల కాలంగా బత్తిని కుటుంబ సభ్యులు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. దీనిని తీసుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా జనం వస్తుంటారు. ప్రభుత్వం కూడా భక్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటోంది. జూన్ 8న ఉదయం నుంచే పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుంది.

# తెలంగాణ వ్యాప్తంగా హైడ్రా విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం




**హైదరాబాద్ పెన్ పవర్: :** తెలంగాణ అంతటా హైడ్రాను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్జంగా హైడ్రాకు వినతులు వస్తున్నాయని.. ఈ నేపథ్యంలో హైడ్రా పరిధిని రాష్ట్రమంతటా విస్తరించాలని నిర్ణయించినట్లు వివరించారు. గురువారం నల్గొండ జిల్లాలో పర్యటించిన హైడ్రా కమిషనర్.. ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటి వరకూ కోట్ల విలువైన భూములను కబ్జాదారుల చెర నుంచి హైడ్రా కాపాడినట్లు వివరించారు రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరించాలని.. తెలంగాణ సర్కారు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా వెల్లడించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రంగనాథ్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా సేవలు విస్తరించాలంటూ ప్రజల నుంచి వినతులు ఎక్కువగా వస్తున్నాయని రంగనాథ్ అన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రాను రాష్ట్రమంతా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. హైడ్రాకు కబ్జాలపై వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయని.. ఆ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ క్రమంలోనే నాలుగు వారాలు ప్రజావాణిని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు ఇప్పటికే చాలా ఫిర్యాదులు, దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించడం కోసమే నాలుగు వారాలు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు రంగనాథ్ వివరించారు.హైడ్రాకు వ్యతిరేకంగా కొంతమంది న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారని పేర్కొ?నారు. మరోవైపు హైడ్రా చర్యల కారణంగా ఇప్పటి వరకూ సుమారుగా రూ. 85 వేల కోట్ల విలువైన భూములను కబ్జాల నుంచి కాపాడామని రంగనాథ్ వెల్లడించారు. మరో సంవత్సరంలోగా రూ.లక్ష కోట్లు విలువైన భూములను కాపాడుతామని స్పష్టం చేశారు. కేవలం హైడ్రా పరిధిలోనే పది లక్షల కోట్ల విలువైన భూములు కబ్జాకు గురైనట్లు సమాచారం ఉందని హైడ్రా కమిషనర్ తెలిపారు.మరోవైపు జూన్ ఎనిమిదో తేదీ నుంచి హైడ్రా ప్రజావాణి కార్యక్రమం తిరిగి ప్రారంభం కానుంది. పెండింగ్ ఫిర్యాదులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలనే ఉద్దేశంతో నాలుగు వారాల పాటుఈ కార్యక్రమానికి విరామం ఇచ్చారు.. ప్రజావాణితో పాటు, వివిధ రూపాల్లో వచ్చిన ఫిర్యాదులన్నీ క్లియర్ చేయాలనే ఉద్దేశంతోనే ఈ విరామాన్ని ప్రకటించినట్లు తెలిపారు. అయితే గతంలో ఇచ్చిన ఫిర్యాదుదారులు అత్యవసరమని భావిస్తే కార్యాలయానికి వచ్చి నేరుగా కలవవచ్చని రంగనాథ్ తెలిపారు. అలాగే ముఖ్యమైన సమస్యలున్నా నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు.

# సాముహిక శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గోన్న ఎమ్మెల్యే తలసాని

**హైదరాబాద్ పెన్ పవర్: :** నవ మాసాలు కడుపులో మోసి, కని పెంచి పెద్ద చేసే తల్లి ప్రేమ, త్యాగం ఎంతో గొప్పదని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సనత్ నగర్ లోని ఆదిత్య నగర్ కమిటీ హాల్ లో శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక శ్రీమంతాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 35 మంది గర్భిణీలకు పండ్లు, పౌష్టికాహారం అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్స్ డే సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహించిన కుసుమ విజయ ను అభినందించారు. శ్రీ మాతా సేవా సమితి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, మహిళలకు, కుట్టు శిక్షణ, సామూహిక శ్రీమంతాలు వంటి విభిన్న కార్యక్రమాలు నిర్వహించడం సంతోష దాయకం అన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణ అంతా డబ్బుతో ముడి పడి ఉన్నాయని, నా సహాయ సహకారాలు ఉంటాయని ప్రకటించారు. గర్భిణీ లకు వారి వారి కుటుంబ సభ్యులు శ్రీమంతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని,

# రైతాంగాన్ని దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ధాన్యం నెల రోజులు తెచ్చి కొనుగోలు కేంద్రాల్లో పెట్టిన కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం లేదు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ ప్రభుత్వాన్ని నిలదీస్తారు వనపర్తి జిల్లాలో 408 కొనుగోలు కేంద్రాలు అవసరం ఉండగా కేవలం 287 కేంద్రాలు మాత్రమే ఉన్నాయని ధాన్యం పోసుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 375000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 5000 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారని ఇది ప్రభుత్వం యొక్క విఫలం అని అన్నారు గట్టు యాదవ్ మాట్లాడుతూ ధాన్యం కొనకపోతే బరసా ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కొనుగోలు కేంద్రాల దగ్గర కాపు కాస్తూ వడదెబ్బ కు గురి అయ్యి అనారోగ్యాలకు గురవుతున్నారు. వరి ధాన్యం తేమ 17శాతం ఉండాల్సి ఉండగా ఎక్కువగా ఎండి 9 శాతానికి వస్తుంది. తేమ పూర్తిగా తగ్గితే బియ్యం మొత్తం నూక అవుతుంది.రాత్రి పగలు ఇక్కడే ఉండాల్సి వస్తుంది. కొనుగోలు కేంద్రాల దగ్గర ఎవరు పట్టించుకోవడంలేదు ఎండలు ఎక్కువగా ఉన్నాయి తాగడానికి కనీసం నీళ్ల సదుపాయం కూడా లేదు.ఉరుములు మెరుపులు వస్తున్నాయి వర్షం వస్తే ధాన్యం మొత్తం తడిసిపోతుందని భయంగా ఉంది .సిగ్గు లేకుండా హమాలీల కొరత ఉంది బీహార్ వాళ్ళను తెచ్చుకోమని చెప్తున్నారు. నెలరోజుల నుండి దాన్యం నిర్లక్ష్యం చేయకుండా తూకాలు వేస్తే ఇప్పుడు హమాలీల కొరత ఉండేది కాదు.ఒకేసారి మొత్తం ధాన్యం ఎత్తాలంటే ఇబ్బంది అవుతుంది. తూకం చేసిన ధాన్యం లారీలు ఎత్తుకు పోయి మిల్లుల దగ్గర దించేటప్పుడు క్వింటాల్కు దాదాపు 5 కిలోలు తరుగు తీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు. తొందరగా వరి ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ నాయకులు డిమాండ్.ఈ కార్యక్రమంలో నాయకులు సింగల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి, వెంకట సాగర్, దేగ మహేశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శోభ కృష్ణ, ఉప సర్పంచ్ నాగన్న, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మృత్యువు లో వీడని స్నేహబంధం



**హైదరాబాద్ పెన్ పవర్:** నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రశాంత్ యాదవ్, వికాస్, ఆనంద్ రెడ్డి లు అనే ముగ్గురు స్నేహితులు బుధవారం తూప్రాన్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై. నాచారం హల్దీ వాగులో సరదా కోసం స్నానానికి వెళ్లి నీట మునిగి ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ముగ్గురు స్నేహితులు ఒక్కసారిగా నీట మునిగి మృతి చెందడం పట్ల నర్సాపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. చేతికొచ్చిన బిడ్డలు నీట మునిగి మరణించడం పట్ల ఆయా కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. అయితే వీరి మృతుదేహాలకు గజ్వేల్ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించగా వారి కుటుంబ సభ్యులు, బంధువులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను చూసి బోరున విలపించారు.

## ఎండలో హస్కీ కుక్కలు వదిలేసిన నలుగురు అరెస్ట్.





**హైదరాబాద్ పెన్ పవర్:** మానవత్వం లేకుండా 11 సైబీరియన్ హస్కీ కుక్కలు, ఒక జర్మన్ షెఫర్డ్ కుక్కలను నందిగామ గ్రామ శివారులో వదిలిపెట్టిన ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఎండను తట్టుకోలేక ఒక హస్కీ కుక్క మృతి చెందగా, మిగిలిన కుక్కలు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాయి. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపిన వివరాల ప్రకారం, బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిగామ గ్రామ శివారులో ఆక్సిజన్ కౌంటీ, కేశవనగర్ వెంచర్ ప్రాంతాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై క్రైమ్ నంబర్ 127/2026గా కేసు నమోదు చేసి, బీఎన్ఎస్ సెక్షన్ 325తో పాటు జంతువుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించే చట్టం 1960లోని సెక్షన్ 11(1)(అ) కింద చర్యలు తీసుకున్నారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా టిఎస్07యుజి6451 వాహనాన్ని గుర్తించిన పోలీసులు, మియాపూర్‌లోని కల్వరీ టెంపుల్ సమీపంలో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చల్లని ప్రాంతాల్లో ఉండే హస్కీ కుక్కలను ఎండలో వదిలేయడంతో ఒకటి మృతి చెందగా, మిగిలినవి అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. స్థలం సరిపోకపోవడం, కుక్కల వయస్సు పెరగడం కారణంగా నిందితులు ఈ చర్యకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. రక్షించిన 11 హస్కీ కుక్కలను స్వాన్ ఎన్‌జీఓకు అప్పగించినట్లు, కల్వరీ టెంపుల్ యాజమాన్యానికి సంబంధించిన లైసెన్స్ వివరాలపై జీహెచ్ఎంసీ అధికారులకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన నిందితులు నీతిపూడి సత్యనారాయణ అలియాస్ మోజేష్, వండలూరి సుధీర్ బాబు, మద్ద సుందర్ సింగ్, సపతి అన్నవరం సత్యనారాయణ లు ఉన్నారు. పోలీసులు వీరిని రిమాండ్‌కు తరలించారు.

## బీరంగూడ డివిజన్‌లో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం.



**హైదరాబాద్ పెన్ పవర్:** పటాన్చెరు నియోజకవర్గంలోని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి బీరంగూడ డివిజన్ సృజన లక్ష్మీ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 100 కెవి నూతన ట్రాన్స్ఫార్మర్‌ను అమీన్‌పూర్ విద్యుత్ అధికారులు ప్రారంభించారు, పాల్గొన్నా అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ లోడ్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సహకరించిన విద్యుత్ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు.అలాగే ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం ప్రత్యేకంగా సహకరించిన డీఈ, ఏఈలకు శశిధర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బెయోర్షబా ఏజీ చర్చి వార్షికోత్సవం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్ గణేష్ నగర్ లోని బెయోర్షబా ఏజీ చర్చి 38వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గురువారం జరిగిన చర్చి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఉప్పల్ ప్రాంతంలోని దైవ భక్తులకు బెయోర్షబా ఏజీ చర్చి ల్యాండ్ మార్క్ గా మారిందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. భక్తులకు దైవ సేవలు అందించడంలో పాటు ఎన్నో రకాలుగా అండగా నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టుగా చెప్పారు.కార్యక్రమంలో సి కె. బాబు ,ప్రభాకర్ చర్చి సభ్యులు పాల్గొన్నారు.

## బాబా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:** గురువారం వైశాఖ బహుళ పంచమి సందర్భంగా శ్రీ గురు పీఠం గూడూరు లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతన, శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు పూజారులు శాస్త్రుల నటరాజ్ శర్మ ,శ్రీ శాస్త్రుల హర్ష ఆధ్వర్యంలో కాకడ హారతి, బాబాకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించడం జరిగిందని శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ సంఘ సేవకులు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పెద్ద గౌని శివకుమార్ గౌడ్ తెలిపారు.శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ బాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే కోరిన కోర్కెలు తీరుస్తాడని, సాయిబాబా ఎప్పుడు 'సబ్ కా మాలిక్ ఏక్ హై, అనే సందేశాన్ని ఇచ్చేవారని, విశ్వాసాల ప్రకారం సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టం ఎదురైనా వాటిని తొలగిస్తాడని అన్నారు. అదేవిధంగా శ్రీ పంచవటి లోని దత్తాత్రేయ స్వామి, శ్రీ ధన్వంతరి శ్రీ మహాలక్ష్మి ,శ్రీ దుర్గా మాత, శ్రీ కృష్ణ పరమాత్మ, వటపత్ర సాయి శ్రీమహావిష్ణువు, దివ్యమూర్తులకు అభిషేకార్చన నివేదనతో హారతి మరియు మధ్యాహ్న హారతిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా హారతిని ఆలపించారని తెలిపారు.మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు భోజన ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ శ్రీ శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు దత్తాత్రేయ మహాస్వామి పరమ గురువుల మరియు శ్రీ శిరిడి సాయి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతోటి జీవించాలని కోరుతూ గురు పీఠానికి విచ్చేసిన భక్తులందరికీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీ జిన్నారం పెద్ద గౌని సూర్య కుమార్ గౌడ్ ఉమారాణి,స్వరాజ్యలక్ష్మి సర్పంచ్ బేకరీ నరసయ్య దంపతులు, కొండల్ ,కుమ్మరి శ్రీకాంత్,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదేండ్లు రైతుల్ని మోసగించి ఇప్పుడు ఆక్రోషం ఎందుకు



**హైదరాబాద్ పెన్ పవర్:** గత పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో రైతు సంక్షేమాన్ని విస్మరించి నేడు రాజకీయ లబ్ధి కోసం సభలు పెట్టి రాహుల్ గాంధీ పై రేవంత్ రెడ్డి ల పై ఆక్రోశంగా ఆసభ్య పదజాలాలతో అనుచిత వ్యాఖ్యలతో కారు కూతలు కూయడం మానుకోవాలని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో కేటీఆర్ ను హెచ్చరించారు.గత పదేళ్లు బిఆర్ఎస్ పాలనలో 7 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఏ ఒక్క రోజు కూడా ఒక్క రైతు కుటుంబాన్ని వద్దకు వెళ్లి పరామర్శించిన దాఖల లు లేవని ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఈరోజు రైతులు గుర్తుకు రావడం హాస్యాస్పందమని తెలియజేస్తున్నాం.ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే ప్రాజెక్టుల ముంపు బాధితులపై అర్ధరాత్రి లాటి చార్జి జరిపించిన చరిత్ర బిఆర్ఎస్ దే నేరెళ్ల లో దళిత రైతుల్ని వేధించిన చరిత్ర బిఆర్ఎస్ దే ఆ విధంగా రైతులని మోసాలు చేసి ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి పై నోరు పారేసుకుంటే ఊరుకో బోం. రైతులను దగా చేసిన నీచ చరిత్ర మీదే పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రైతుల్ని ఉరి వేసుకునేలా వరి వేస్తే ఉరి అని మాట్లాడిన కేసీఆర్ దుష్ట పాలన చేసింది కాదా.

పదేండ్ల బిఆర్ఎస్ పరిపాలనలో నాలుగుసార్లు రూ: లక్ష రుణమాఫీ చేసేందుకు నానా తంటాలు పడ్డి వడ్డీలకే సరిపెట్టింది నిజం కాదా. వడగండ్ల వర్షాలతో పంటలు నష్టపోతే పదేండ్లు పైసా ఇవ్వకుండా పర్యాసం చేసింది నిజం కాదా. ధరణి పేరుతో వేల మంది రైతుల ఉసురుపోసుకున్నది నిజం కాదా.తాలు పేరుతో రైతులను మోసం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది కాదా.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలలలో 1.52 లక్షల కోట్లు ఖర్చు చేసింది.25 లక్షల మంది రైతులకు రూ:21 వేల కోట్లతో ఏకకాలంలో రూ: 2 లక్షల రుణమాఫీ చేసి రైతులకు ఊరుట కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను.రైతులకు కౌలు రైతులకు ఏడాదికి 12, వేలతో రైతు భరోసా సాయం చేస్తున్నారు.వరివేసిన సన్న రకాల రైతులకు క్వింటాలుకు 500 బోనస్ ఇస్తున్నాడు.పంట నష్టపరిహారం కింద ఎకరాకు రూ10 వేల చొప్పున సాయం అందించారు. సబ్సిడీ ధరకు వ్యవసాయ యత్రిక పరికరాలు ఇస్తున్నాడు. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలియజేస్తున్నాము.రైతును రాజును చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణలో తమ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉంటే బి ఆర్ ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారు. కేటీఆర్ అహంకారాన్ని విడిచిపెట్టి రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ పెద్దమందడి అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు తదితరులు పాల్గొన్నారు...

# రైతు భవిష్యత్తుకు కొత్త దిశ -- మెగా రైతు మేళా








**- రైతు సంక్షేమం నుండి ఆదాయ పెరుగుదల దిశగా ప్రభుత్వం అడుగు**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్ పెన్ పవర్:**
రైతు భవిష్యత్తుకు కొత్త దిశ -- మెగా రైతు మేళా అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించబడుతోంది. మూడు రోజుల రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా చివరి రోజున గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్య అతిథులుగా హాజరై వివిధ స్టాళ్లను సందర్శించారు. వారి వెంట వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, రాష్ట్ర హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, హనుమకొండ మరియు వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహాత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా ఆఅధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెగా రైతు మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తెలంగాణ వ్యవసాయానికి కొత్త దిశ చూపిన రైతు మేళా అని అన్నారు. మారుతున్న వ్యవసాయ విధానాలకు అనుగుణంగా యాంత్రీకరణ, పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్లు, అధికారులు సమన్వయంతో ఈ మేళాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులు పంటల సాగులో మెలకువలు తెలుసుకుని అధిక దిగుబడి సాధించాలని సూచించారు. మహిళా రైతులు లావణ్య రెడ్డి, భావన రెడ్డి వంటి ఆదర్శ రైతుల వ్యవసాయ విధానాల నుంచి స్ఫూర్తి పొందాలని తెలిపారు. భూసారం క్షీణిస్తే ఎంత మందులు వాడినా ప్రయోజనం ఉండదని, భూమిని కాపాడుకోవడం అత్యంత అవసరమని అన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగంతో ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని, పూర్వీకుల సహజ వ్యవసాయ పద్ధతులను తిరిగి ఆచరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండున్నర సంవత్సరాల్లోనే 25 లక్షల మంది రైతులకు సుమారు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఒకే రోజు రైతుబంధు నిధుల విడుదల, యూరియా సరఫరా వంటి చర్యలు రైతు సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు.

దేశంలోనే మొక్కజొన్న కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతులు అప్పుల భారంలో పడకుండా ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని తెలిపారు. రుణమాఫీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సిద్దిపేటలో ఆయిల్ పామ్ మిల్లును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాతావరణ ప్రభావం తక్కువగా ఉండే, అధిక లాభాలు ఇచ్చే ఆయిల్ పామ్ పంటను రైతులు విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడి ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ రైతులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే విధంగా స్ఫూర్తిదాయక ప్రసంగాలు విన్నామని తెలిపారు. వివిధ పంటలను సాగు చేస్తున్న అనుభవజ్ఞులైన రైతులు తమ అనుభవాలను పంచుకోవడం ఎంతో ప్రేరణనిచ్చిందన్నారు. ప్రస్తుతం ఆహార పదార్థాలు, పానీయాలలో కల్తీ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో సహజ, సేంద్రియ వ్యవసాయానికి మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటల సాగు చేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించి ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయాలని కోరారు. ఆయిల్ పామ్ పంట లాభసాటిగా ఉన్నందున రైతులు దీని సాగును విస్తృతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. రైతులకు చెందాల్సిన అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తున్నదని తెలిపారు. ప్రాంతాలవారీగా జరుగుతున్న మార్పులను గమనించి పంటల మార్పిడి ద్వారా వ్యవసాయాన్ని సాగు చేయాలని రైతులకు సూచించారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతు సంబంధాలు మన రాష్ట్రంలో బలంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని రైతులకు సూచిస్తూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మరింత చేరువగా కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పంటల మార్పిడి ద్వారా రైతులకు లాభాలు పెరుగుతాయని, రైతు మేళాల ద్వారా అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. రెండున్నర ఏళ్లలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయని, రైతు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా, పంట కొనుగోళ్లు, రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతు సంక్షేమ పథకాలు, విద్యుత్ సరఫరా, సన్న బియ్యానికి బోనస్ వంటి కార్యక్రమాలు రైతులకు ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ రుణమాఫీ, పంట విస్తీర్ణం పెరుగుదల, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై వివరించారు. ఆలేరు రైతు గోపిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం లభిస్తోందని తెలిపారు. మహిళా రైతు లావణ్య రెడ్డి ప్రకృతి వ్యవసాయం, అంతర పంటల సాగు ద్వారా లాభాలు సాధిస్తున్నామని తెలిపారు. మహిళా రైతు భాగ్యలక్ష్మి మిర్చి పంట సాగు, విలువ ఆధారిత ఉత్పత్తుల విక్రయాల గురించి వివరించారు. పామాయిల్ పంట సాగు చేస్తూ అధిక దిగుబడి సాధిస్తూ లాభాలు ఆర్జిస్తున్న పలువురు రైతులకు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కొండా సురేఖ ఎంపీ ఎమ్మెల్యేల చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయం





**హైదరాబాద్ పెన్ పవర్:**
కేటీఆర్ నోరుఅదుపులో పెట్టుకోవాలని ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మండిపడ్డారు,గురువారం వెల్దుర్తి అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ చిత్రపటాన్ని కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ..కేటీఆర్ కు పవర్ ఉంటేనే రాజకీయంచేస్తాడని పవర్ లేకుంటే చేయలేడనికనక వచ్చే ఐదు సంవత్సరాలలో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే గెలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు రాజకీయ సన్యాసంతప్పదని రాజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు కెసిఆర్ కుటుంబంలో కేటీఆర్ పరిస్థితి బాగాలేదని. కల్వకుంట కుటుంబం వారి ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ఇతర పథకాల పేరుతో దోచుకున్న డబ్బు ధన బాండారంగా మారిందన్నారు . తెలంగాణలో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తంగా చేసి కోట్ల రూపాయలు వెనక్కి వేసుకున్నారని విమర్శించారు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చక్క దిద్దుతున్నారని అలాంటిముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి పై తప్పుడు వ్యాఖ్యలు చేసేసహించబోమన్నారు.


అంతకుముందు స్థానిక బాలాజీ గార్డెన్లో 178 మంది గర్భిణీలకుమాతృదేవోభవ కిట్లను అందజేశారు అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమ తన ధ్యేయమనిసృష్టిలోకి రాబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టింటికి తనవంతు స్వయంగా కిట్లను పంపిణీ చేస్తున్న అని తెలిపారు

నియోజకవర్గ ప్రజలకు బాగుకోసం జాబ్ మేళా ఇతరత్రా కార్యక్రమాలను నిర్వహించానని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఈ కార్యక్రమాలకు ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి తల్లారి మల్లేష్ సుధాకర్ గౌడ్ కిష్టా గౌడ్ కృష్ణ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ వెస్ట్ సైడ్ లో మొట్టమొదటి నూతన మంచినీటి నల్ల కనెక్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ వెస్ట్ సైడ్ లోని గ్రీన్ రిడ్జ్ అపార్ట్మెంట్లో మొట్టమొదటి నూతన మంచినీటి నల్ల కనెక్షన్ గురువారం హెచ్ఎం డబ్ల్యూ ఎస్ జిఎం సంతోష్ కుమార్ సమక్షంలో ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వెస్ట్ సైడ్ వాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు అపార్ట్మెంట్ వాసులు పాల్గొని వెస్ట్ సైడ్ మంచినీటి సరఫరా కోసం కృషిచేసిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కాలనీలో వేంచేసియున్న దేవాలయ ప్రాంగణాన్ని సందర్శించి ముందు ముందు కాలనీవాసుల ఆధ్వర్యంలో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ జిఎం సంతోష్ కుమార్ , డిప్యూటీ జిఎం సుప్రియ , ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి , శివప్రసాద్ , విష్ణువర్ధన్ రెడ్డి ,కమల్ , మాధవ రెడ్డి ,స్వప్న , టీవీఎస్ఎస్ కృష్ణ ,గోవర్ధన్ , సందీప్ తదితర అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.





## గాంధీ నగర్ లో రోడ్డు గుంతలను మూసివేయించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్



**హైదరాబాద్ పెన్ పవర్:** రామంతపూర్ గాంధీనగర్ లో ప్రజలను నరకం చూపిస్తున్న రోడ్డు గుంతలను రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ అధికారులతో మాట్లాడి గుంతలను పూడ్చి వేయించారు. రోడ్డు గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియజేయగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్వయంగా దగ్గరుండి రోడ్డు గుంతలను బాగు చేయించి ప్రజలకు సురక్షితమైన రహదారిని అందించారు.ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే నాయకులు ఒక వైపు...ప్రజల సమస్యల దగ్గరే నిలబడే మహమ్మద్ రఫీక్ మరో వైపు....ప్రజల కోసం పోరాటం... పరిష్కారం వచ్చే వరకు విశ్రాంతి లేదని డివిజన్ అధ్యక్షుడు రఫిక్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. స్థానికులు ఏ సమస్య తన దృష్టికి తీసుకువచ్చిన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు.ద ఈ కార్యక్రమంలో మొగలి లింగం, లఘు స్వామి, శ్రీనివాస్ గౌడ్, నరసింహ, నరేష్,ఎండీ షకీల్, సూరి ఐకాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా -- 2026 కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావుగారికి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, సత్య శారద, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు....

## రైతులు పంటలలో రసాయన ఎరువులు తగ్గించి జీవ ఎరువులను వాడాలి

**- వ్యవసాయ అధికారుల సూచన**





**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం వారి ఆధ్వర్యంలో జరుగుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం మాసాయిపేట మరియు రామంతపూర్ గ్రామాలలో నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ నాయక్ , రాజేంధర్ శ్రావణ్ సుజాత మాట్లాడుతూ పంటలలో రసాయన ఎరువుల వినియోగం తగ్గించి జీవ ఎరువులు వాడకం గూర్చి వివరించడం జరిగింది. వాన కాలంలో సన్న రకాల సాగు చేయాలని సూచించ నైనది . పంట మార్పిడి చేయడం వల్ల భూసారం మెరుగు పడుతుందని ,నెల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. , నీటి ఆదా చేయడం గూర్చి తెలిపారు. వరి పంటలో చీడ పీడల గురించి అవగాహన కల్పించడం జరిగింది.మరియు డిజిటల్ వ్యవసాయం , డ్రోన్ , రోబో వినియోగం గురించి మరియు ఏ ఇ విద్యుత్ శాఖ వారు పి.యం., కుసుమ్ ,సోలార్ పంపు సెట్లు వాడకం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి రామంతపూర్ సర్పంచి సౌందర్య రఘుపతి అలాగే ఉప సర్పంచ్ వెంకటేశం,ౢూజా డైరెక్టర్స్ నర్సింలు , శ్రీనివాస్ వ్యవసాయ అధికారి కవిత , ఏ ఈ ఓ రజిత, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న చామన్ పల్లి సర్పంచ్ అయిట్ల లక్ష్మి సుదర్శన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
మండలంలోని చామన్ పెల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఏల్కి ప్రవీణ్ రెండో కుమార్తె వివాహానికై చామన్ పెల్లి గ్రామ సర్పంచ్ ఐట్ల లక్ష్మీ సుదర్శన్ 11,500.రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు రేణి మల్లేష్, మోహన్ రెడ్డి, బొమ్మన రవి, ఉప సర్పంచ్ గంగారెడ్డి పాల్గొన్నారు.



## ములుగు డిఆర్డిఏ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ..



**హైదరాబాద్ పెన్ పవర్:** బ్యాంకు లింకేజీ రుణాలు ఇవ్వడంలో 117% రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచినందుకు గాను బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు రావడం జరిగింది. ఈ అవార్డుని ఈరోజు ప్రజాభవన్ హైదరాబాదులో గౌరవ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క గారి చేతుల మీదుగా సిఈఓటూజు-ఎూ దివ్య మేడం చేతుల మీదుగా అవార్డును గౌరవ ములుగు డిఆర్డిఓ గారు చంద్రశేఖర్ గారు-ఎూణ శ్రీనివాస్ గారు, బ్యాంకు లింకేజీ ఇూవీ శ్రీనివాస్ గారు ములుగు గట్టమ్మ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ గారు తీసుకోవడం జరిగింది.

## బీడీ పరిశ్రమలో వేతనాల పెంపుదల చర్చలు సఫలం



**హైదరాబాద్ పెన్ పవర్:** బీడీ పరిశ్రమలోని వివిధ కేటగిరీలకు చెందిన కార్మికుల నూతన వేతన ఒప్పందంపై హైదరాబాద్ లో స్వాగత్ గ్రాండ్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో బీడీ పరిశ్రమ యాజమాన్యాలకు మరియు బీడీ కార్మిక సంఘాలకు మధ్య ఉదయం నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా జరిగిన ఈ చర్చలలో బీడీ పరిశ్రమలో పనిచే స్తున్న బీడీ ప్యాకింగ్ కార్మికులకు నెలకు రూ 4500 –లూ, (చాటన్ , బట్టి వాలా )ఇతర నెలసరి జీతాల ఉద్యోగులకు నెలకు రూ 2200 – లూ,మరియు బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు రూ 6– 00 పెంపుదలకు బీడీ యాజమాన్య సంఘాలకు మరియు బీడీ కార్మిక సంఘాలకు మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మే ఒకటో తేదీ 1.5. 20 26 నెల నుండి ఈ వేదన ఒప్పందం అమల్లోకి వస్తుంది. ఈ ఒప్పందం వల్ల తెలంగాణలో ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని వారు తెలిపారు.ఈ చర్చలలో, ది తెలంగాణ బీడీ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హితేంద్రభాయ్ ఉపాధ్యాయ, రష్మికాంత్ పటేల్, రమన్ భాయ్ , తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ల రాజన్న (నిర్మల్) , శ్రీశైలం (సిద్దిపేట్) రాష్ట్ర సహాయ కార్యదర్శి మామిడ్యాల వెంకటి (నిజామాబాద్ ), జిందం ప్రసాద్ (కరీంనగర్), రాష్ట్ర కోశాధికారి డి రాజేశ్వర్ నిజామాబాద్) ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చెత్త నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

## -- పెద్దనపల్లి లో అధికారులకు డీపీఓ ఆదేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాసిపేట మండల పరిధిలోని పెద్దనపల్లి గ్రామ పంచాయతీని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పరిశీలించి, రహదారిపై ప్రయాణించే దాహార్తులకు తాగునీరు అందుబాటులో ఉండేలా మరిన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు ఆదేశించారు. ప్రతి వారం గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించే చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి సేంద్రియ ఎరువు తయారు చేయాలని సూచించారు. సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ కోసం పంపించాలని తెలిపారు. పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని గ్రామ పంచాయతీ కార్యదర్శికి జిల్లా పంచాయతీ అధికారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ పంచాయతీ అధికారి కె. సతీష్, మండల పంచాయతీ అధికారి సఫ్దర్ అలీ, సర్పంచ్ కల్వల శరత్ కుమార్, కార్యదర్శి క్రాంతి కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కాసిపేట మోడల్ స్కూల్‌లో

## ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**హైదరాబాద్ పెన్ పవర్:** కాసిపేట మండలంలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల కోసం ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉచిత వేసవి శిబిరం (సమ్మర్ క్యాంప్) నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నృత్యం, చిత్రలేఖనం, ఆటలు, కంప్యూటర్ శిక్షణ, చేతిరాత మెరుగుదల, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరం 15 రోజుల పాటు కొనసాగుతుందని, ప్రతి రోజు విద్యార్థులకు స్నాక్స్ కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో మొత్తం 100 మంది విద్యార్థులకు అవకాశం కల్పించగా, మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా అర్హులని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు రిజిస్ట్రేషన్ కోసం పాఠశాలను నేరుగా సంప్రదించవచ్చని లేదా 9963530616 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో నీలం మధుమర్యాద పూర్వక భేటీ..

**హైదరాబాద్ పెన్ పవర్:** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితాలోని అక్రమాలను తక్షణమే ప్రక్షాళన చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్ ను గురువారం సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ఎన్నికల సంబంధిత సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు.పటాన్‌చెరులో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటమే లక్ష్యంగా, కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని నీలం మధు కోరారు. గతంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నమోదైన దొంగ ఓట్ల అంశాన్ని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు ఉండటం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఇటువంటి అక్రమ ఓట్లను గుర్తించి తక్షణమే తొలగించాలని, అర్హులైన స్థానిక ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించే బీ ఎల్ ఓ ల తీరుపై ప్రత్యేక దృష్టి సారించి బీ ఎల్ ఓ లు కేవలం కార్యాలయాల్లో కూర్చుని జాబితా తయారు చేయకుండా, ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర క్షేత్రస్థాయి సర్వే నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మహబూబాబాద్ జిల్లా, రెండు పడకల గదుల నిర్మాణం పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన :: కలెక్టర్ స్నేహ శబరిష్,





**హైదరాబాద్ పెన్ పవర్:**
గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, జిల్లాలోని తొర్రూరు పట్టణం చీకటాయపాలెం ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న (280) రెండు పడకల గదుల స్థితిగతులను పరిశీలించారు,
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం లేదా ప్రజల సొంత ఇంటి కల నిర్మాణం సహకారం చేయడానికి రెండు పడకల గదుల నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని అన్నారు,
తొర్రూరు పట్టణం చీకటాయపాలెం లో నిర్మాణంలో వేగం పెంచి పెండింగ్ పనులు త్రాగునీరు పైపు లైన్, విద్యుత్, డ్రైనేజీ సిస్టం, తదితర అంతర్గత పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని ఆదేశించారు,
హౌసింగ్, ఇంజనీరింగ్, విద్యుత్, త్రాగునీరు సరఫరా, డ్రైనేజీ సిస్టం, తదితర పనుల విభాగం వారు పలుల స్థితిగతుల పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశించారు,
జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని, దశలవారీగా ఉన్న పనుల యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు వెంటనే పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు,
ఆర్థికంగా వెనుకబడిన స్వయం సహాయక బృంద సభ్యులకు గృహ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందజేయాలని తెలిపారు,
అనంతరం మండలంలోని వెలికట్టే గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల నమోదు, లారీల ద్వారా తరలించిన వివరాలు, సంబంధిత సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు,
ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని వెంట వెంటనే సేకరించాలని సేకరించిన ధాన్యంను మిల్లులకు తరలించాలని, రవాణా సజావుగా జరిగే విధంగా వాహనాలను సిద్ధంగా ఉంచాలని, వాతావరణ పరిస్థితుల మార్పులపై రైతులకు అవగాహన కల్పిస్తూ, టార్పాలిన్లు, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్,చైర్స్, ఫస్ట్ ఎయిడ్ వైద్య బృందం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు,
ఈ పర్యటనలో కలెక్టర్ వెంట హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పురుషోత్తం, సంబంధిత అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## పంట మార్పిడితో రైతుకు మంచి దిగుబడి...








- వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించుకోవాలి......
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.....

**హైదరాబాద్ పెన్ పవర్:**
పంట మార్పిడితో భూసారం పెరిగి రైతుకు మంచి దిగుబడి చేకూరుతుందని దీంతో రైతు అధికంగా లాభపడతాడని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ స్పష్టం చేశారు.గురువారం కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి రైతు వేదికలో జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారము సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.మన దేశం వ్యవసాయ ఆధారిత దేశమని , రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని అంది పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. నూతన వంగడాలు,పనిముట్లు,యంత్రాలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచాలన్నారు. రైతులకు విద్యుత్ శాఖ ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే సూర్యగర్, పీఎం కుసుం, పథకాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. వ్యవసాయంలో సాంకేతిక ఆధునిక వ్యవసాయ పనిముట్లు వాడకం, వాటి సబ్సిడీ వివరాలు, డ్రోన్స్ ఉపయోగించడం వలన రైతులకు సమకూరే లాభాలు డెమో ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, కమిషనర్ కార్యాలయ ప్రత్యేక అధికారి అనిత, రెడ్ కో డి ఈ రాజేందర్ చౌహన్, తెలంగాణ ఎస్ పి డి సి ఎల్ ఎస్సీ విజయ శ్రీనివాస్, డి ఈ రామేశ్వర స్వామి, కౌడిపల్లి ఏ డి ఏ పుణ్యవతి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాసాచారి విద్యుత్ ఏయి హైమద్ అలీ , ఏవో శ్వేత కుమారి, ఏ ఈ ఓ లు స్రవంతి, రోజా, అంబిక, నిరోషా, పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, కొంగోడు సర్పంచ్ స్వామి, వజ్జల శేఖర్ రెడ్డి, కోరబోయిన పెంటయ్య, గోపాల్, మహేష్, చిట్యాల యాదయ్య, గడ్డమీది నర్సింలు, శ్రీనివాస్ గౌడ్, రూప్లా నాయక్, చిన్నారపు ప్రభాకర్, వెంకట్రాంరెడ్డి, పిఏసిఎస్ సీఈవోలు కృష్ణ, సాయి రెడ్డి, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల వద్ద ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన.

- రోడ్లపైన పార్కింగ్... సామాన్యులకు ఇబ్బంది..
- ట్రాఫిక్ సి.ఐ.శివ శంకర్ కు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేత.



**హైదరాబాద్ పెన్ పవర్:**
వైన్ షాపుల ముందు ఇష్టారాజ్యాంగ రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని సిపిఐ జిల్లా నాయకులు తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ వైన్స్, లిక్కర్ మార్ట్ ఎదుట ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ.) ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గురువారం జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో సి.ఐ.శివ శంకర్ కు తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్ షాప్ ఓనర్లు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయకపోవడంతో, వైన్ షాపులకు వచ్చే వారు తమ వాహనాలను నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపైనే నిలుపుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ట్రాఫిక్ జామ్ అయ్యి అటుగా వెళ్లే బస్సులు, ఇతర వాహనాలు నిలిచిపోతున్నాయి. ముఖ్యంగా పాదచారులు నడవడానికి కూడా వీలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్దిష్ట ప్రాంతాల్లో వైన్ షాపుల యాజమాన్యాల నిర్లక్ష్యం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని, వెంటనే
వైన్ షాపుల యాజమాన్యాలు పార్కింగ్ సౌకర్యం కల్పించాలాని, రోడ్లను ఆక్రమించడం చట్టవిరుద్ధమని, తక్షణమే పోలీసులు స్పందించి సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, వి. స్వరూప నాయక్, కొండా సత్యం సాగర్, అంబాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రఘువీరాకు రాజ్యసభ...?

**అనంతపురం, మే 7, పెన్ పవర్:**
ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు ఏపీ నుంచి పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఆ నాలుగు పదవులు కూడా కూటమికి దక్కనున్నాయి. ఎందుకంటే ఏపీలో కూటమి ఏకపక్షంగా బలంగా ఉంది. అందుకే ఆ నాలుగు పదవులు కూటమి ఖాతాలో పడనున్నాయి. అయితే అనూహ్యంగా ఏపీకి చెందిన ఓ కాంగ్రెస్ నేతకు రాజ్యసభ పదవి దక్కనున్నట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన ఆ నేత ప్రస్తుతం.. ఏఐసీసీలో చోటు దక్కించుకున్నారు. ఆయనకు రాజ్యసభ పదవి దక్కడం ఖాయమన్న టాక్ నడుస్తోంది. అయితే అది ఏపీ నుంచి కాదు. కర్ణాటక నుంచి ఆయన నామినేట్ కానున్నట్లు తెలుస్తోంది. ఆయనే నీలకంఠాపురం రఘువీరారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగా వ్యవహరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్ గా ఉన్న ఆయనకు ఈసారి రాజ్యసభ ఛాన్స్ తప్పదు అన్న టాక్ నడుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గం నుంచి తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు రఘువీరారెడ్డి. 1985లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆయన స్వల్పకాలంలోనే ఎమ్మెల్యే అయ్యారు. 1989లో తొలిసారిగా మడకశిర నియోజకవర్గం నుంచి గెలిచారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో పశుసంవర్ధక శాఖ మంత్రిగా పదవి చేపట్టారు. 1994 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 1999లో రెండోసారి గెలిచారు. 2004లో గెలిచి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి అయ్యారు. 2009లో సైతం కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి గెలిచారు రఘువీరారెడ్డి. మూడోసారి మంత్రి పదవి చేపట్టారు. రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లలో కొనసాగుతూ వచ్చారు. రాష్ట్ర విభజనతో చాలామంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇతర పార్టీల్లో చేరిపోయారు. రఘువీరారెడ్డి మాత్రం ఆ పని చేయలేదు. పైగా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్గా కొనసాగుతున్నారు. అనంతపురం జిల్లా బెంగళూరుకు దగ్గరగా ఉంటుంది. కర్ణాటక రాజకీయాల్లో అక్కడ నేతలు యాక్టివ్ గా ఉంటారు. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ ఇన్చార్జిగా కూడా కొన్ని నియోజకవర్గాలకు వ్యవహరించారు రఘువీరారెడ్డి. బెంగళూరు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యటనలు చేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. అందుకే ఇప్పుడు కర్ణాటక నుంచి రాజ్యసభకు రఘువీరారెడ్డిని ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఆ రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ అవుతున్నాయి. అందులో మూడు పదవులు కాంగ్రెస్ కూటమికి దక్కడం ఖాయం. అందుకే రఘువీరా పేరును కర్ణాటక కాంగ్రెస్ పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. తప్పకుండా ఆయన రాజ్యసభ పదవికి ఎంపిక చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# మారిపోతున్న ఎన(ర్న) లిస్టులు

**విజయవాడ, మే 7, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సంక్లిష్ట పరిస్థితి కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఓ వాతావరణం ఇప్పుడు ప్రధానంగా కనిపిస్తుండడం చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా టీవీ డిబేట్లతోపాటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేవారు ఇప్పుడు అదే పార్టీకి వ్యతిరేకంగా మారుతున్నారు. ఆ పార్టీ అగ్రనేతలపై ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అయితే వారిని దూరం పెట్టడం వల్ల అలా చెబుతున్నారా? లేకుంటే ఆశించిన స్థాయిలో వారికి చెల్లింపులు చేయడం లేదా? అందుకే వారు ఎదురు తిరిగారా? అనేది తెలియడం లేదు. ప్రధానంగా పాషా, కె ఎస్ ప్రసాద్ ఇప్పుడు వరుసగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వ్యతిరేకంగా ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇక సాక్షి ఛానల్ లో జరిగే డిబేట్ కు హాజరు కాబోమని తేల్చి చెబుతున్నారు. అయితే ఇంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరిని పెంచి పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ ఇద్దరు ఆ పార్టీ అగ్ర నేతలను వ్యతిరేకిస్తుండడం చూస్తుంటే తెర వెనుక ఏదో జరిగిందన్న అనుమానం వ్యక్తం అవుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాలో పనిచేసే వారికి ఆశించిన స్థాయిలో చెల్లింపులు జరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పార్టీలో ఇటువంటి వాటిని సజ్జల రామకృష్ణారెడ్డి హ్యాండిల్ చేసేవారు. అయితే ఇప్పుడు చెల్లింపులు నిలిపివేయడంతో ఆయన టార్గెట్ అవుతున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. సాక్షి ఛానల్ డిబేట్ లు అంటే ముందుగా పాషా, కె ఎస్ ప్రసాద్ గుర్తుకు వస్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా డిబేట్లు
ఇచ్చే వీరు అవసరం అనుకుంటే వ్యక్తిగత దాడికి దిగుతారు కూడా. అంతలా ఉంటుంది వీరి జోరు. అయితే క్రమేపి ఇటీవల వారి నోరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై పడుతోంది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రధానంగా సాక్షిలో కనిపించే వీరు ఇకనుంచి ఆ ఛానల్ వైపు వెళ్ళమని చెబుతుండడం కూడా విశేషం. మొన్న మధ్యన జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తెచ్చిన సంగతి తెలిసిందే. మచిలీపట్నం- విజయవాడ= గుంటూరును కలుపుతూ మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు జగన్మోహన్ రెడ్డి. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ కు గురయ్యారు. ఆ సమయంలో విశ్లేషకుడి రూపంలో కేవస్ ప్రసాద్ జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే ఆ తర్వాత సాక్షి ఛానల్ డిబేట్లో పాల్గొని భిన్నంగా స్పందించారు. దీంతో అందరూ పేటీఎం డబ్బులు దక్కకపోవడంతోనే కేవస్ ప్రసాద్ అలా మాట్లాడారని.. సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెట్టారు. అదే సమయంలో పాషా సైతం జగన్ మావిగన్ ప్రతిపాదనను గట్టిగానే తిప్పి కొట్టారు. అయితే ఇప్పుడు ఏకంగా ఇద్దరూ ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై విరుచుకుపడుతున్నారు.
జగన్మోహన్ రెడ్డి చుట్టూ వలయంగా ఏర్పడి పార్టీని పాతాళంలోకి నెట్టేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు. ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డి తీరుపై ఆ ఇద్దరూ ఇప్పుడు బాహటంగానే ఆరోపణలు చేస్తున్నారు. కోవర్టు అంటూ కొత్త ముద్ర వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఎలివేషన్లు ఇచ్చి.. పక్కదారి పట్టించి.. పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించారన్న
ఆరోపణలతో రెచ్చిపోతున్నారు. అయితే వీరికి చెల్లింపులు నిలిచిపోయాయని.. అందుకే అలా మాట్లాడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే సాక్షి ఛానల్ కు వెళ్తుంటే.. తమను పెయిడ్ ఆర్టిస్టుల మాదిరిగా చూస్తున్నారని.. అందుకే అటువైపు వెళ్ళమని చెబుతున్నారు. మొత్తానికి ఇద్దరు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకులుగా మారిపోవడం చూస్తుంటే మాత్రం ఆ పార్టీలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

# రైల్వే జోన్ రాజకీయం...

**విశాఖపట్టణం, మే 7, పెన్ పవర్:**
ఎట్టకేలకు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గెజిట్ ఇచ్చింది. జూన్ ఫస్ట్ నుంచి విశాఖ కేంద్రంగా యాక్టివిటీ స్టార్ట్ కానుంది. అయితే రైల్వే జోన్ చుట్టూ ఇప్పుడు రాజకీయ రచ్చ నడుస్తోంది. కేకే లైన్ లేకుండా జోన్ ఎందుకు అంటూ పోరాటానికి సై అంటోంది వైసీపీ. ఇటు ప్రజా పోరాటాల వల్లే జోన్ వచ్చిందని వామపక్ష పార్టీలు చెప్పుకుంటుంటే..చంద్రబాబు కృషి వల్లే కేంద్రం జోన్ ఏర్పాటునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది టీడీపీ నేతలు చెబుతున్నారు. దీంతో ఉత్తరాంధ్ర వేదికగా రైల్వే జోన్ సెంట్రిక్‌గా పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ జూన్ ఫస్ట్ నుంచి స్టార్ట్ కానుంది. ఇప్పుడున్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో పాటు విశాఖ డివిజన్‌ను కలిపి కొత్త రైల్వే జోన్ పని చేయనుంది. దక్షిణ కోస్తా జోన్ పేరుతో ఏర్పాటైన ఈ రైల్వే జోన్ కోసం ఉత్తరాంధ్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ పోరాటం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక రైల్వే జోన్ లేకుండానే ఇన్నాళ్లూ ఏపీలో రైల్వే యాక్టివిటీ నడిచింది.ఆంధ్రప్రదేశ్ వార్తలుప్రధాని నరేంద్ర మోదీ 2019 ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నం వచ్చినపుడు రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని హామీ అమలు కావడానికి ఏడేళ్ల సమయం పట్టింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించిన తర్వాత ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్ల వరకు మంజూరు చేసింది. అయితే అవసరమైన భూముల కేటాయింపులో నాటి వైసీపీ ప్రభుత్వం జాప్యం చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒక విధంగా రైల్వే జోన్ పనులను ముందుకు వెళ్లకుండా వైసీపీ అడ్డుకుందనే వాదన వినిపిస్తోంది.అయితే విశాఖ రైల్వే జోన్ క్రెడిట్ సీఎం చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వానిదే అంటూ టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటుండగా..వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కొత్తవలస-కిరండూల్ లైన్ లేకుండా విశాఖ రైల్వేజోన్ ప్రకటించి తీవ్ర అన్యాయం చేశారని అంటోంది వైసీపీ. కేకే లైన్ లేకుండా విశాఖ రైల్వే జోన్ ఇచ్చి లాభమేంటి అంటూ ప్రశ్నిస్తోంది.




కేకే లైన్‌ను మినహాయించి రైల్వే జోన్ ఇవ్వడమంటే..చనిపోయిన బిడ్డను చేతిలో పెట్టినట్టుగా ఉందని విమర్శిస్తోంది. సీఎం చంద్రబాబు అసమర్థత వల్లే కేకే లైన్, అరకు కోరాపుట్ లేని రైల్వేజోన్ విశాఖకు దక్కిందని మండిపడుతోంది వైసీపీ. ఈ తరహా విశాఖ రైల్వేజోన్ రాష్ట్రానికి భారమే తప్ప మరొకటి కాదంటున్నారు ప్రతిపక్ష నేతలు.కేకే లైన్‌తో కూడిన విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అంటోంది వైసీపీ. కేకే లైన్, అరకు, కోరాపుట్ వంటి టూరిజం ప్రాంతాలు లేకుండా కేంద్రం ప్రకటించిన రైల్వేజోన్ ఏపీకి గుదిబండగా మారుతుందనే వాదన వినిపిస్తున్నారు. 446 కిలోమీటర్ల పొడవున్న ఉన్న కేకే లైన్ ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్ ట్రాన్స్‌పోర్ట్‌కు ప్రధాన మార్గమే కాదు..విశాఖ రైల్వే జోన్‌కు అతిపెద్ద ఆదాయ వనరు అన్న విషయాన్ని మర్చిపోతుయారని ఫైర్ అవుతున్నారు వైసీపీ లీడర్లు. ఇక ప్రజా పోరాటాల ఫలితమే రైల్వే జోన్ అంటున్న వామపక్షాలు..కేకే లైన్ విషయంలో వైసీపీ డిమాండ్‌నే వినిపిస్తున్నాయి.ప్రతిపక్ష వైసీపీ వాదనపై..టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. విశాఖపట్నం రైల్వేజోన్ విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని...రాజకీయ లబ్ధి కోసమే జగన్ అండ్ కో లేనిపోని విమర్శలు చేస్తున్నారని రివర్స్ అటాక్ చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. 2019 నుంచి ఐదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించలేకపోయారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వల్లే రైల్వేజోన్ వచ్చిందన్న విషయం అందరికీ తెలుసు అంటున్న తెలుగు తమ్ముళ్లు..విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కావాలన్న ఉత్తరాంధ్ర ప్రజల కల ఫలించిందని చెప్తున్నారు.తెలుగు వార్తలుకేంద్రంలో ఎన్డీయే భాగస్వామిగా ఉంది టీడీపీ. పైగా రాష్ట్రంలో కూటమి సర్కార్ ఉంది. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలోనే రైల్వే జోన్ సాధ్యమైందన్నది కూటమి నేతల వాదన. కేంద్రం అలా రైల్వే జోన్‌పై గెజిట్ రిలీజ్ చేసిందో లేదో..ఇలా పొలిటికల్ ఫైట్ స్టార్ట్ అయింది. విశాఖ కేంద్రం ఉత్తరాంధ్ర లీడర్లు..ఎవరి వాదన వాళ్లు వినిపిస్తున్నారు. ప్రజల చిరకాల కోరిక నెరవేరింది సరే కానీ..రైల్వే జోన్ చుట్టూ కొనసాగుతున్న రాజకీయ యుద్ధం ఎటు దారితీస్తుందో చూడాలి.

# గుంటూరు చుట్టూ ఆరు కారిడార్లు

**గుంటూరు, మే 7, పెన్ పవర్:** గుంటూరు నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు నగరపాలక సంస్థ భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరంగా ఉన్న గుంటూరును మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆరు ప్రధాన మార్గాలను 'మోడల్ కారిడార్లు'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ. 210 కోట్ల అంచనా వ్యయంతో 39.3 కిలోమీటర్ల మేర ఈ రహదారులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు.

**అభివృద్ధి చేయనున్న ఆరు కారిడార్లు..**
చుట్టుగుంట సెంటర్ – గోరంట్ల రోడ్డు: 8 కి.మీ పొడవునా అమరావతి రోడ్డు వరకు విస్తరణ.
మద్రాసు గుంటూరు రోడ్డు: దండిమార్చి విగ్రహం నుండి అంకిరెడ్డిపాలెం వరకు 8 కి.మీ మేర అభివృద్ధి.
ఇన్నర్ రింగ్ రోడ్డు: మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి జాతీయ రహదారి అనుసంధానం వరకు 12 కి.మీ.
పొన్నూరు రోడ్డు: బీఆర్ స్టేడియం నుండి బైపాస్ వరకు 4.5 కి.మీ.
గుంటూరు -- హనుమాన్ పాలెం రోడ్డు: చాకలి చెరువు నుండి బైపాస్ వరకు 3.8 కి.మీ.
గుంటూరు వీఐపీ రోడ్డు: వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు 3 కి.మీ మేర ఆధునికీకరణ.
ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు..
ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం రోడ్ల విస్తరణే కాకుండా.. పాదచారుల కోసం ప్రత్యేక నడక మార్గాలు, సైకిల్ ట్రాకులు, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు స్మార్ట్ బస్ స్టాప్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, డివైడర్ల మధ్య పచ్చదనం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఆధునిక బోలార్డ్స్‌ను ఏర్పాటు చేస్తారు. చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను కూడా క్రమబద్ధీకరించనున్నారు. ఈ కారిడార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషనర్ మయూర్ అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్

**గుంటూరు, మే 7 పెన్ పవర్:** సైబర్ నేరగాళ్ల మాయలో సామాన్యులే కాదు, చదువుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సైతం పడి లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో అందమైన యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి, పెళ్లి పేరుతో నమ్మించి నిలువునా ముంచేస్తున్న ముఠాలు గుంటూరులో పంజా విసిరాయి. కేవలం నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఐటీ ఉద్యోగులు ఈ కేటుగాళ్ల చేతిలో చిక్కి సుమారు 11 లక్షల రూపాయలు కోల్పోయారు.నేరగాళ్లు ముందుగా మ్యాట్రిమోనీ సైట్లలో పరిచయమై, ఆ తర్వాత వాట్సాప్ కాల్స్ ద్వారా బాధితులతో సన్నిహితంగా మాట్లాడుతున్నారు. తాము కూడా ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నామని, ఆస్తులు ఉన్నాయని నమ్మబలుకుతున్నారు. నమ్మకం కుదిరిన తర్వాత, "మన భవిష్యత్తు కోసం ఈ వెబ్‌సైట్‌లో ఇన్వెస్ట్ చేద్దాం.. మంచి లాభాలు వస్తాయి" అని ఆశ చూపుతున్నారు. వారి మాటలు నమ్మిన బాధితులు వారు పంపిన లింకుల్లో డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు.పాతగుంటూరుకు చెందిన ఒక ఇంజనీర్ సుమారు రూ. 7 లక్షలు, అరండల్‌పేటకు చెందిన మరో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూ. 4 లక్షలు ఈ విధంగా పోగొట్టుకున్నారు. బాధితులు డబ్బులు జమ చేసిన కొద్దిరోజులకే సదరు యువతుల ఫోన్ నంబర్లు స్విచ్ఛాఫ్ అవ్వడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఈ సొమ్ము విదేశీ ఖాతాల్లోకి వెళ్లడం వల్ల రికవరీ చేయడం సవాలుగా మారిందని పోలీసులు చెబుతున్నారు. అపరిచిత వ్యక్తుల పెట్టుబడి సలహాలను నమ్మి మోసపోవద్దని సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరిస్తోంది.

# ఇక ప్రజల్లోనే లోకేష్



**గుంటూరు, మే 7, పెన్ పవర్:**
యువ నాయకుడు లోకేష్ ప్రభావం ఇప్పుడు ఏపీలో కనిపిస్తోంది. జాతీయస్థాయిలో కూడా ఆయన పేరు వినిపిస్తోంది. మొన్ననే ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా అయ్యారు. పేరుకే టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. కానీ ఆయనకు మించి అన్నట్టు లోకేష్ వ్యవహారం నడుస్తోంది. ఆయన కనుసన్నల్లోనే పార్టీ ఉంది. పార్టీ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం పార్టీపై పూర్తి పట్టు సాధించారు లోకేష్. ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో మాస్ లీడర్ గా ఎదగాలని గట్టి ప్రయత్నం లో ఉన్నారట నారా లోకేష్. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్ర చేపట్టారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. ఇప్పుడు మంత్రిగా ఉండడంతో పాటు పార్టీ బాధ్యతలు తీసుకున్న దృష్ట్యా.. మరింత ప్రభావంతమైన నేతగా మారాలన్న ఆలోచనలో లోకేష్ ఉన్నట్లు తెలుస్తోంది.లోకేష్ పొలిటికల్ ఎంట్రీ సమయంలో ఆయన ఒక సాధారణ వ్యక్తి. చంద్రబాబు తనయుడు మాత్రమే. రాజకీయ వారసుడు అనిపించుకోలేకపోయారు. చాలా ఇబ్బందులు పడ్డారు కూడా. పైగా చంద్రబాబు లోకేష్ ను ఎమ్మెల్సీ చేసి ఆపై మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా కాకుండా పరోక్షంగా ఆయనకు పదోన్నతి కల్పించారు. లోకేష్ కెరీర్ కు అది కూడా ఒక రకమైన ఇబ్బందికరమే. చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థులంతా లోకేష్ ను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఆయన వ్యక్తిత్వాన్ని కూడా హననం చేశారు. నిత్యం వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. అయితే అన్నింటిని మించి అన్నట్టు రాటు తేలారు నారా లోకేష్. రాజకీయంగా పూర్తిగా పట్టు సాధించారు. వ్యక్తిగతంగా తన శరీర ఆకృతిని మార్చుకున్నారు. పరిపూర్ణమైన నాయకుడిగా ఎదిగారు. అయితే ఇది చాలదు అనేది టిడిపిలో ఉన్న ఒక భావన.రాజకీయాల్లో మాస్ లీడర్ గా ఎదిగితేనే నాలుగు కాలాలపాటు గుర్తిస్తారు. అయితే చంద్రబాబు పాలనా దక్షుడు. ఆయన మాస్ లీడర్ కాదు. ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న చంద్రబాబు ఇప్పుడు చివరి దశలో మాత్రం చాలా గౌరవాన్ని దక్కించుకున్నారు. అయితే చంద్రబాబు మాదిరిగా కాకుండా లోకేష్ ఒక మాస్ లీడర్ గా ఎదగాలి అంటే ప్రజలతో మమేకమై పని చేయాల్సి ఉంటుంది. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకొని ఇప్పుడు లోకేష్ ప్రజల మధ్యకు వచ్చేందుకు పక్కాగా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తోంది. తరచూ జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీని అభివృద్ధి చేయడమే కాదు ప్రజల్లో తన ఇమేజ్ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారట. త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుడతారట. చూడాలి మరి అందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో..

# పవన్ తప్పటడుగులు వేశారా... సోషల్ మీడియాలో ప్రశ్నలు

**కాకినాడ, మే 7, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వేసిన రాజకీయ అడుగు ఆయనను ముఖ్యమంత్రిని కానివ్వకుండా చేశాయి. ఆయనసరైన సమయంలో ఎంట్రీ ఇవ్వకపోవడంతో పాటు, పార్టీ పెట్టిన వెంటనే ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించడం కూడా ఆయన ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణాలయ్యాయి. 2014లో పార్టీ పెట్టి పోటీ చేయకుండా బీజేపీ, టీడీపీకి బేషరతుగా మద్దతు ఇవ్వడంతోనే ఆయన రాజకీయ ప్రయాణం డిప్యూటీ సీఎం వరకే నిలిచిపోయిందంటున్నారు. పవన్ కల్యాణ్ తమిళనాడు ఎన్నికలను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ధైర్యాన్ని ప్రదర్శించలేకపోవడం, రాజకీయ శూన్యత ఉందా? లేదా? అన్నది చూసుకోకుండా పార్టీ పెట్టడం కూడా పవన్ ను సీఎం కుర్చీకి దూరం చేసింది.టీవీకే చీఫ్ విజయ్ పార్టీ పెట్టిన రెండేళ్లకే అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తీరుపై ఆంధ్రప్రదేశ్ లోనూ చర్చ జరుగుతుంది. పవన్ కల్యాణ్ విజయ్ లాగే చరిష్మా ఉన్న వ్యక్తి. లక్షలాది మంది అభిమానులు పవన్ సొంతం. ఇక కాపు సామాజికవర్గం మొత్తం ఆయన వెనక ఉంది. అదే ఆయనకు ప్లస్ పాయింట్ అయ్యేది. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఉంటే ఖచ్చితంగా సీఎం పదవి సులువుగా దక్కేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కానీ పవన్ కల్యాణ్ అది చేయకుండా పొత్తులతో సరిపెట్టుకుని, జగన్ ను ఓడించడమే ధ్యేయంగా పెట్టుకోవడం ఆయన డిప్యూటీ సీఎం వరకే ఆగిపోవాల్సి వచ్చింది.ఏదైనా పార్టీ పెట్టిన తొలి నాళ్లలో ఉన్న క్రేజ్, ఇమేజ్ రాను రాను తగ్గుతుంది. అది పవన్ కైనా, విజయ్ కైనా ఒకటే ఫార్ములా. రాజకీయ పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ తొలుత బీజేపీని తిట్టిపోశారు. తర్వాత అదే పార్టీతో చేతులు కలిపారు. తర్వాత బీఎస్పీ, కమ్యునిస్టులతో కలసి నడిచారు. మళ్లీ టీడీపీ, బీజేపీతో జత కట్టారు. తనకంటూ ఒక సిద్ధాంతం ఉందని ప్రజలను నమ్మించలేకపోయారు. ఏదో వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని గొప్పలు చెప్పుకోవడం కాదు... అది జగన్ వైఫల్య పాలన వచ్చిందని తెలుసుకుంటే మంచిది. రాజకీయ పార్టీ పెట్టినప్పుడు, మార్పు కావాలనుకుంటున్నప్పుడు అన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆవేశంతో తీసుకున్న నిర్ణయాలు పవన్ ను అక్కడి వరకే ఆపివేస్తాయి. ఇక అడుగు ముందుకు పడాలంటే పవన్ కు కష్టమే. ఈ సూత్రాన్ని అర్థం చేసుకోని పవన్ కల్యాణ్ పొలిటికల్ గా ఫెయిల్ అయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ





**హైదరాబాద్ పెన్ పవర్:**
ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరైనారు. రైతు ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న మెగా రైతు మేళా కార్యక్రమంనకు ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి రైతులు వేలాది గా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ యాసిన్ బాషా, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కెసిఆర్ నాగరాజు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్ పాయ్, సత్యం శారద, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్......

- జీ డబ్ల్యూ ఎంసి ప్రధాన కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ....
- అభివృద్ధి పనులు సకాలం లో పూర్తి చేయాలని వింగ్ అధికారులకు ఆదేశం....



**హైదరాబాద్ పెన్ పవర్:** వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం ఉదయం బల్దియా ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. మే 6 వ తేదీ తో పాలక వర్గ సభ్యుల పదవి కాలం ముగియడం తో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు హన్మకొండ జిల్లా కలెక్టర్ జిడబ్లుఎంసి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం వివిధ విభాగాల ఉన్నతాధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించి పలు ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, త్వరితంగా టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించాలని తెలిపారు. పనుల అమలులో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. టెండర్లు, ప్రాజెక్టు ప్రతిపాదనలు, మంజూరైన నిధుల వినియోగం వంటి అంశాల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన అమలు ఉండాలని సూచించారు. పెద్ద ఎత్తున అభివృద్ధి ప్రాజెక్టులు త్వరలో ప్రారంభం కానున్నాయని, వాటి ద్వారా నగరానికి మరింత మౌలిక సదుపాయాలు అందుతాయని తెలిపారు. ముఖ్యంగా రహదారులు, పారిశుద్ధ్యం మౌలిక వసతుల అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.


టౌన్ ప్లానింగ్ విభాగం లో ప్రజా ఫిర్యాదులకు తక్షణం స్పందించి పరిష్కరించాలని , ఫైళ్లు ఎక్కడా నిలిచిపోకుండా వేగంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అభివృద్ధి పనుల్లో సమన్వయంతో పనిచేస్తేనే నగర అభివృద్ధి వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డ కలెక్టర్ ,సి ఎన్ డి ప్రాజెక్ట్ ను ఏజెన్సీ నిర్వాహకులతో సంప్రదించి వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అందుకు కావలసిన మౌలిక వసతులు కల్పించాలన్నారు.

యు జీ డి ప్రాజెక్ట్ డి పి ఆర్ అంతిమ దశకు చేరుకున్నందున ఇంజనీరింగ్ అధికారులు అందుకు అవసరమైన సూచనలు చేయాలని అన్నారు. బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ నిర్వహణ తీరును అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్వహణ తీరును పరిశీలించి సమర్థవంతం గా కొనసాగేలా చూడాలని అన్నారు.

బయో సి ఎన్ జీ ఏర్పాటు కు నోటిఫికేషన్ ఇవ్వాలని,వడ్డేపల్లి బండ్ పై అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులు వేగం గా పూర్తి చేసేలా చూడాలని అన్నారు. టాక్స్ కలెక్షన్ నిర్వహణ వ్యవస్థలను క్రమబద్ధీకరించాలని, సుమారు రూ. 100 కోట్ల విలువైన పెద్ద ప్రాజెక్టులు వేగంగా అమలు అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు,మహేందర్ మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానించిన సర్పంచులు

**హైదరాబాద్ పెన్ పవర్:** మండలంలోని ఇటీవలే బదిలీపై వెళ్లిన ఎంపీడీవో రాదా, ఏవో వసంత, డాక్టరేట్ పొందిన చామన్ పల్లి అయిట్ల సుదర్శన్ ని పలువురు మండల సర్పంచులు శాలు వాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, పలువురు గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.




## ఉప్పల్ డివిజన్లో 40 లక్షల రూపాయల వ్యయంతో నాలాల పూడిక తీత పనులు-అన్ని ప్రధాన నాలాలలో పూడికతీత పనులు

-- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**హైదరాబాద్ పెన్ పవర్:**
ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రధాన నాలాలలో పూడికతీత పనులను చేపట్టినట్టు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా నాలాల పూడికతీత పనులను చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ పరిధిలో రూ.40 లక్షలతో నాలాల పూడికతీత పనులను గురువారం ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని నాలాలలో పూడికతీత పనులను చేపడుతున్నట్టుగా ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఉప్పల్ డివిజన్ రూ.40 లక్షలతో శేషసాయి నగర్ నుండి నల్లచెరువు వరకు, కావేరి నగర్ కాలనీ నుండి నల్లచెరువు వరకు, రామంతాపూర్ టీవీ కాలనీ నుండి సత్యనగర్ కల్వర్ట్ వరకు నాలాల పూడికతీత పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నాలాలలో పేరుకుపోయిన మురుగు, చెత్తను పూర్తిగా తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రజలు కూడా ఈ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమస్యలను పరిష్కరించేందుకు ముందుకొస్తున్నందుకు మందుముల పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్ ,ఏ.ఈ. రాజ్ కుమార్, నరసయ్య , ప్రభాకర్ ,రాకేష్ నాయక్, సల్లా ప్రభాకర్ రెడ్డి ,పవన్,శ్రీనివాస్,వేణు, మహేశ్,సత్తిరెడ్డి, సోమరెడ్డి , జగన్ రెడ్డి, నాగేష్, రంగ రెడ్డి,గల్లయ్య, ఓబుల్ రెడ్డి, సంతోష్, సమ్మయ్య, శ్రీనివాస్,గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి






**హైదరాబాద్ పెన్ పవర్:**
వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య బాబు కురుమ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బాలయ్య బాబు కురుమ వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన బాలయ్య బాబు ని అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు. వెంకట్ రెడ్డి నగర్ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకులు కార్యకర్తలు అవసరమైన చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ జలీల్ పాషా, సందీప్ ,భాస్కర్, ఉపేందర్ రెడ్డి ,వంజరి అంజయ్య ,చెంచులు, అంజయ్య, వెంకటేశ్వర్లు ,రాము ,కురుమ సంఘం అధ్యక్షులు గోటిక సత్తయ్య, జనరల్ సెక్రటరీ సిద్ధల సురేష్ ,కోశాధికారి బుడపట్ల ఎల్లయ్య, రేపు పరంధామా, వెంకటేశ్వర్లు ,షబ్బీర్ ,శంకర్ మాస్టరు, రాము సారా శ్రీనివాస్ గౌడ్ శ్రీధర్ చిగుళ్ల రాములు, గడ్డం నరసింహ, వెంకటయ్య ,మేస్త్రి గొలుసు స్వామి, గూటి స్వామి నరసింహ చారి ,చాకలి అంజయ్య ,బ్రహ్మచారి రవికుమార్ ,పుట్ట కృష్ణ అల్లం కొమురయ్య గుడుగుంట్ల సత్యనారాయణ, చెట్కూరి కుమార్ అల్లం మల్లేష్ ,మీస నరసింహ దూడల మల్లయ్య ,జోగు శీను, గుమ్ముల అశోక్ ,గడ్డం సురేష్ గుమ్ముల భాను, భాస్కర్ గడ్డం రమేష్ శ్రీశైలం, గుంట్ల శ్రీశైలం, చెట్కూరి రాజశేఖర్, పోచయ్య గుడు గుంట్ల రామచందర్ ,గొట్టికె శ్రీశైలం మీస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ పథకాలతో రైతులు ఆర్థికంగా లాభపడాలి : జిల్లా కలెక్టర్ డా. సత్య శారద







**హైదరాబాద్ పెన్ పవర్:**
ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్)లో భాగంగా నిర్వహిస్తున్న "రైతు వారం" కార్యక్రమంలో గురువారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని ఈస్ట్ ఫోర్ట్లో రైతు అవగాహన సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ -- ౧+చూణజూ వరంగల్ మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ౹ావీ-ఖఝూఖవీ-ూా, ౹ావీ-ఖఝూఖవీ-జ మరియు ౹ావీ సూర్యఘర్ పథకాల ద్వారా రైతులు సౌర విద్యుత్ వినియోగాన్ని పెంపొందించుకుని ఆర్థికంగా లాభపడవచ్చని తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ వ్యయం తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్ను గ్రిడ్కు సరఫరా చేసి రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని ఆమె వివరించారు. సౌర విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మరియు వినియోగదారుల కోసం రూపొందించిన విద్యుత్ భద్రత అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

విద్యుత్ ప్రమాదాల నివారణలో భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యుత్ లైన్ల సమీపంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, విద్యుత్ పరికరాలను సురక్షితంగా వినియోగించాలని సూచించారు.
సమావేశంలో PM-KUSUM పథకాల అమలు విధానం, సౌర వ్యవసాయ పంపుసెట్ల ప్రయోజనాలు, విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ భద్రత మరియు TGNPDCL సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కె. అనురాధ, మండల వ్యవసాయ అధికారి జి. విజ్ఞాన్, డా. శ్రావణ్, డా. హరి, వరంగల్ సీనియర్ సైంటిస్టులు రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.
అధిక లాభాలనిచ్చే ఆయిల్ పామ్ సాగు, పంట మార్పిడి విధానాలు, నానో యూరియా వినియోగం, ఎరువుల సమతుల్య యాజమాన్యం, పారాక్వాట్ వంటి నిషేధిత మందుల దుష్ప్రభావాలు, వరి కోతల అనంతరం వ్యర్థాలను తగులబెట్టకుండా భూమిలోనే కుళ్ళింపజేసే పద్ధతులు, సన్న రకపు వరి సాగు మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎంపీడీసీఎల్ ఆనందం, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, REDCO జనరల్ మేనేజర్ రాజేందర్, ఎన్పీడీసీఎల్ ఎస్సీ వరంగల్ ఆనందం, జెడి అగ్రికల్చర్ అనురాధ, డి ఇ వరంగల్ మల్లికార్జున్, ADE వరంగల్ కిషోర్, ూాజు ఫోర్ట్ వరంగల్ రామకృష్ణ, విద్యుత్ శాఖ అధికారులు, రైతులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 100000 లక్ష రూపాయల ఎల్ఓసి అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాఘవేంద్ర నగర్ కు చెందిన చంద్రశేఖర్ ఆరోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్ళగా రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు.మధ్యతరగతి వాడైన చంద్ర శేఖర్ అంత ఖర్చు పెట్టే ఆర్థిక పరిస్థితి లేక ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కలిసి సహాయం కోరడం జరిగింది. స్పందించిన లక్ష్మారెడ్డి లక్ష రూపాయల ఎల్ ఓ సి ఇప్పించడం జరిగింది. ఎల్ ఓ సి పత్రాన్ని గురువారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చంద్రశేఖర్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:** కోట్లాది హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరామునిపై శ్రీరామచంద్రునిపై దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి అనుచిత అవమానం చేస్తూ మాట్లాడినా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తక్షణమే రాజీనామా చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ హిందూ దేవతలను దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడటం కాంగ్రెస్ పార్టీ మరియు ఇతర పార్టీలకు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ మైనారిటీ ఓట్ల కోసం హిందూ దేవతలను విమర్శంచడం దారుణమాని తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పి వాక్యాలు వెనక్కు తీసుకెపవాలని లేనిపక్షామోలో దేవాదాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ కచ్చితంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ రూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు. హిందూ సమాజం హిందూ వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

# మమత కోరుకున్నదే గవర్నర్ ఇచ్చారు !



పశ్చిమ బెంగాల్ కి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి తిరుగులేని విజయాలను తన ఖాతాలో నమోదు చేసుకున్న మమతా బెనర్జీ చివరికి బర్తరఫ్ అయ్యారు. ఆమె ప్రభుత్వాన్ని బెంగాల్ గవర్నర్ రవి డిసిమిస్ చేశారు. మే 7వ తేదీతో గడువు తీరిపోవడంతో ఆయన ప్రభుత్వాన్ని రద్దు చేస్తూ కీలకమైన రాజ్యాంగ పరమైన నిర్ణయం తీసుకున్నారు. కొత్త ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ లో ఏర్పాటు చేసేందుకు వీలుగా గవర్నర్ ఈ నిర్ణయం తీసుకున్నారు అని అంటున్నారు. దేశ రాజకీయాల్లో అతి ముఖ్య నాయకురాలిగా ప్రధాని రేసులో కీలకమైన పోటీదారుగా ఉన్న మమతా బెనర్జీ ఈ విధంగా చివరికి బెంగాల్ లో ఓటమి పాలు అయి బర్తరఫ్ అయ్యారు. అఫ్ కోర్స్ ఆమె ఇది కోరుకున్నదే అని అంటున్నారు.

**రాజ్యాంగం ప్రకారమే :**

పశ్చిమ బెంగాల్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే సన్నాహాల నడుమ రాష్ట్ర శాసనసభను లాంఛనంగా రద్దు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 ప్రకారం తనకు ఉన్న అధికారాలను ఉపయోగించి, గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రస్తుత శాసనసభను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణంగా ఒక ప్రభుత్వం పదవీ కాలం అయిదేళ్ళు ఉంటుంది. ఆ సర్కార్ ప్రమాణం చేసిన నాటి నుంచి అయిదేళ్ళ పాటు గడువు ఉంటుంది. ఈ లోగానే కొత్త ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎన్నికలు పెడతారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు పాత ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఇది రాజ్యాంగం చెబుతున్న అతి ముఖ్యమైన విషయం.

**మమత కోరినట్లుగా :**

అప్పటిదాకా ఉన్న వారే మరోసారి అధికారం అందుకున్నా పాత ప్రభుత్వం గడువు తీరినందువల్ల రాజీనామా సమర్పించాల్సిందే. ఇక ఓడిన వారు ఎటూ రాజీనామా చేస్తారు. తమిళనాడులో స్టాలిన్, కేరళంలో పినరయి విజయం ఆ విధంగానే చేశారు. కానీ మమతా బెనర్జీ మాత్రం మొండికేశారు. తాను ఓడి పోలేదని అన్నారు. అందుకే రాజీనామా చేయను రాజ్ భవన్ కి వెళ్ళి గవర్నర్ ని కలవను అన్నారు. దాంతో ప్రభుత్వం గడువు తీరే వరకూ చూసిన గవర్నర్ మే 7న కీలక నిర్ణయం తీసుకుని బర్తరఫ్ చేశారు. మమత సైతం తన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసుకోవాలని రాష్ట్రపతి పాలన పెట్టుకోవాలని కోరడం జరిగింది అని అంటున్నారు. అయితే రాజ్యాంగపరమైన చర్యగానే దీనిని చూస్తున్నారు.

**9న బీజేపీ ప్రభుత్వం :**

ఇదిలా ఉంటే కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 8న కోల్‌కతాకు చేరుకుంటారు. ఆయన కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేశంలోనే పార్టీ శాసనసభాపక్ష నాయకుడిని ఎంపిక చేస్తారు. కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలందరూ ఈ సమావేశానికి హాజరవుతారు. రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రితో పాటు మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవం మే 9న శనివారం జరగనుంది.

ఇదిలా ఉండగా కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమం కోసం అవసరమైన పరిపాలనాపరమైన సన్నాహాలు జరుగుతున్నాయి. అలాగే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ సీనియర్ నాయకులు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని చెబుతున్నారు.

# "మేము అలసిపోయాం".. గ్రీన్ కార్డ్ కష్టాలతో అమెరికా వీడుతున్న భారతీయ దంపతులు



అమెరికా.. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రతిభావంతుల కలల దేశం. అక్కడ స్థిరపడితే జీవితం సార్థకమవుతుందని భావించే వారు కోకొల్లలు. కానీ, దశాబ్దాల తరబడి కష్టపడి ఆ దేశ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న భారతీయ వృత్తినిపుణులకు ఇప్పుడు అదే అమెరికా ఒక 'బంగారు పంజరం'లా అనిపిస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక టెకీ-డాక్టర్ దంపతుల కథ.. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలోని లోపాలను.. భారతీయ మేధావులు అనుభవిస్తున్న మానసిక క్షోభను కళ్లకు కడుతోంది.

**నైపుణ్యం ఉన్నా దక్కని గుర్తింపు**

ఈ హృదయ విదారక కథనాన్ని ఇమ్మిగ్రేషన్ విశ్లేషకుడు సామ్ పీక్ వెలుగులోకి తెచ్చారు. భద్రతా కారణాల దృష్ట్యా పేర్లు వెల్లడించనప్పటికీ ఆ దంపతుల పరిస్థితి అమెరికాలో ఉంటున్న వేలాది మంది భారతీయుల వ్యథకు ప్రతిబింబంగా నిలిచింది. భర్త సాఫ్ట్‌వేర్ రంగంలో పదేళ్లకు పైగా అనుభవం గడించిన మేధావి. అతని ప్రతిభను గుర్తించిన అమెరికా ప్రభుత్వం, అతనికి "నేషనల్ ఇంటరెస్ట్ వెయివర్" కూడా మంజూరు చేసింది. అంటే అతని సేవలు అమెరికా జాతీయ ప్రయోజనాలకు అత్యంత కీలకమని ఆ దేశమే అంగీకరించింది. అయినప్పటికీ గ్రీన్ కార్డ్ కోసం అతను దశాబ్దాలుగా క్యూ లైన్‌లోనే వేచి చూడాల్సి రావడం గమనార్హం.

మరోవైపు అతని భార్య అమెరికాలోని ఒక ప్రతిష్ఠాత్మక ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ (గుండె నిపుణురాలు) గా పనిచేస్తున్నారు. వైద్య రంగంలో ఎన్నో పరిశోధనలు చేసిన ఆమె ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను కాపాడుతున్నారు. కానీ ఇతరుల ప్రాణాలు కాపాడే ఆమె తన సొంత కుటుంబాన్ని కలుసుకోవడానికి మాత్రం నోచుకోలేకపోతున్నారు. వీసా స్టాంపింగ్ సమస్యల కారణంగా గత మూడేళ్లుగా ఆమె భారతదేశానికి రాలేకపోయారు.

**వీసా స్టాంపింగ్ సంక్షోభం.. తీరని ఆవేదన**

ప్రస్తుతం అమెరికాలో హెచ్-1బీ వీసా స్టాంపింగ్ ప్రక్రియ ఒక పీడకలగా మారింది. అమెరికా వెలుపలికి వెళ్లి తిరిగి రావాలంటే పాస్‌పోర్ట్‌పై స్టాంపింగ్ తప్పనిసరి. అయితే 2025 డిసెంబర్ నుంచి భారతదేశంలోని అమెరికా కాన్సులేట్లలో అపాయింట్‌మెంట్లు దొరకడం గగనమైపోయింది. చాలా మందికి 2027 వరకు తేదీలు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. "మేము అమెరికాకు అవసరమైన వాళ్లమని వారే చెబుతారు. కానీ మమ్మల్ని ఎప్పుడూ తాత్కాలిక అతిథులుగానే చూస్తున్నారు. స్వదేశానికి వెళ్లి కుటుంబ సభ్యులను చూసుకోవడానికి కూడా అనుమతి లేని ఈ జీవితం మాకొద్దు" అని ఆ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**దుబాయ్ వైపు చూపు.. 'మేధో వలస' తప్పదా?**

అమెరికన్ డ్రీమ్ పట్ల అపారమైన గౌరవం ఉన్నప్పటికీ అనిశ్చితితో కూడిన జీవితం వారిని కుంగదీస్తోంది. "ఇంకో పదేళ్లు ఇలా గ్రీన్ కార్డ్ కోసం ప్రాధేయపడటం కంటే దుబాయ్ వంటి దేశాలకు వెళ్లిపోవడమే ఉత్తమం అనిపిస్తోంది. అక్కడ గౌరవంతో పాటు, మన దేశానికి దగ్గరగా ఉండే అవకాశం ఉంటుంది" అని ఆ టెకీ పేర్కొన్నారు.

**అమెరికా పునరాలోచించాల్సిన సమయం**

ఈ దంపతుల కథ కేవలం ఒక కుటుంబానికి సంబంధించినది కాదు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థను భుజాన మోస్తున్న లక్షలాది మంది భారతీయుల సామూహిక ఆక్రందన. గ్రీన్ కార్డ్ కోటాలోని తీవ్రమైన జాప్యం, వీసా నిబంధనల్లోని సంక్లిష్టతలు ఇలాగే కొనసాగితే.. అమెరికా తన అత్యుత్తమ మేధావులను కోల్పోయే ప్రమాదం ఉంది. మేధో వలసను అరికట్టాలంటే అమెరికా ఇమ్మిగ్రేషన్ సంస్కరణలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కలెక్టర్ల సదస్సులో బాబుకు అరుదైన గౌరవం !




అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి కలెక్టర్ల సదస్సు జరుగుతోంది. ఈ సందర్భంగా అరుదైన సంఘటన జరిగింది. కలెక్టర్లు అంతా సీఎం చంద్రబాబుకు ఒక అరుదైన గౌరవం అందించారు. సాధారణంగా కలెక్టర్లు ప్రోటోకాల్ ప్రకారం సీఎం కి గౌరవం ఇస్తుంటారు. అయితే ఈ సదస్సులో మాత్రం వారంతా మరింత ఎక్కువ గౌరవాభిమానాలు బాబు మీద చూపించడం విశేషంగా చెబుతున్నారు. అంతే కాదు దేశంలో ఏ ముఖ్యమంత్రికైనా ఇలా జరిగిందో లేదో తెలియదు కానీ బాబు మాత్రం ఈ గౌరవం అందుకోవడం గ్రేట్ అంటున్నారు. అది బాబుకే చెల్లిందని కూడా అంటున్నారు. ఇంతకీ ఏమి జరిగిందంటే.

**బాబు ఈ గ్రేట్ అంటూ :**

కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు మొత్తం 28 జిల్లాలకు చెందిన కలెక్టర్లు అంతా శుభాకాంక్షలు తెలిపారు. బాబు ఇటీవల ముంబై వేదికగా బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ -- 2025 అవార్డు సాధించడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు. అంతే కాదు గురువారం కలెక్టర్ల సదస్సు ప్రారంభం అవుతూనే చంద్రబాబుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ గొప్ప అవార్డుని సాధించిన ముఖ్యమంత్రికి స్టాండింగ్ ఓవేషన్ తో ఈ విధంగా గౌరవం తెలిపారు అన్న మాట.

**టీమ్ ఏపీకి అంకితం:**

అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు లభించిన ఈ స్టాండింగ్ ఓవేషన్ కి ఎంతో ఆనందించారు ఆ మీదట ఆయన మాట్లాడుతూ తనకు లభించిన ఈ అవార్డు టీమ్ ఏపీకి అంకితం అని హుందాగా ప్రకటించారు. అంతే కాదు మరిన్ని పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేందుకు ఇలాంటి అవార్డులు రావాలని చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అందరికీ సూచించారు. మంత్రుల నుంచి సీఎస్ మొదలుకుని గ్రామ స్థాయి అధికారి వరకూ అంతా కష్టపడి పని చేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని బాబు అన్నారు. బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ పురస్కారం దక్కడం అందరి సమిష్టి కృషి అని బాబు చెప్పారు.

**ఏపీ గురించి అంతా :**

ఇక చూస్తే కనుక రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారు అన్నదికీ తెలిసిందే అని బాబు అంటూ ఇప్పుడు దేశమంతా ఏపీ అభివృద్ధి గురించి గొప్పగా మాట్లాడుతోందని, దానికి ఈ అవార్డు ఉదాహరణ అన్నారు. గతంలో ఇలాంటి అవార్డులు తీసుకోవడానికి ఇష్టపడేవాడిని కాదని బాబు చెప్పారు. కానీ ఇప్పుడు ఇలాంటి అవార్డులు మరిన్ని రావాలని కోరుకుంటున్నానని బాబు అన్నారు. ఈ విధంగా ఏపీకి ఎన్ని అవార్డులు వస్తే మన రాష్ట్రానికి అంత గుర్తింపు దక్కుతుందని బాబు అన్నారు. అంతే కాదు రానున్న రోజులలో ఏపీకి మరిన్ని పెట్టుబడులు వస్తాయని బాబు చెప్పారు. అందుకే మరిన్ని అవార్డులను మనం సాధించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

# ఐపీఎల్ : ఒక్క 'డాట్ బాల్'.. వందల మొక్కల ప్రాణం!



ప్రపంచ క్రికెట్ పటంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే కాసుల వర్షం, గ్లామర్, హోరాహోరీ పోరుకు మారుపేరు. వేల కోట్ల రూపాయల టర్నోవర్, ప్రపంచ స్థాయి స్టార్ ఆటగాళ్లు, కార్పొరేట్ దిగ్గజాల స్పాన్సర్‌షిప్‌లతో ఐపీఎల్ ఒక పక్కా వ్యాపార క్రీడగా కనిపిస్తుంది. అయితే ఈ భారీ వినోద ప్రవాహం వెనక ఒక నిశ్శబ్ద పచ్చని విప్లవం కొనసాగుతోంది. కేవలం సిక్సర్లు, ఫోర్ల కోసమే కాకుండా, పర్యావరణ పరిరక్షణ కోసం బీసీసీఐ తీసుకున్న 'హరిత సంకల్పం' ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.

**డాట్ బాల్‌కు కొత్త అర్థం.. కొత్త ఆయుష్షు!**

సాధారణంగా టీ20 క్రికెట్‌లో బ్యాటర్లు ప్రతి బంతినీ బౌండరీకి తరలించాలని చూస్తుంటారు. అలాంటి ఉత్కంఠభరిత పోరులో బౌలర్ పరుగు ఇవ్వకుండా బంతిని వేయడం (డాట్ బాల్) అనేది ఒక గొప్ప విజయంగా పరిగణించబడుతుంది. ఈ డాట్ బాల్‌కు గణాంకాల పరంగానే కాకుండా సామాజికంగా కూడా ఒక ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని బీసీసీఐ నిర్ణయించుకుంది. 2023 ఐపీఎల్ ప్లేఆఫ్స్ దశలో ప్రయోగాత్మకంగా ప్రారంభమైన ఈ 'గ్రీన్ ఇనిషియేటివ్' ఇప్పుడు ఒక బృహత్తర కార్యక్రమంగా రూపాంతరం చెందింది.

**లక్షల మొక్కల హరిత ప్రయాణం**

టాటా గ్రూప్ సహకారంతో సాగుతున్న ఈ ప్రాజెక్టులో గణాంకాలు విస్మయం కలిగిస్తున్నాయి. 2023 ప్లేఆఫ్స్‌లో ప్రతి డాట్ బాల్‌కు 500 మొక్కలు నాటేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ సీజన్‌లో పడే ప్రతి డాట్ బాల్‌ను పర్యావరణానికి ఒక వరంగా మారుస్తున్నారు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 6 లక్షలకు పైగా మొక్కలను నాటడం విశేషం. కేవలం మొక్కలు నాటి వదిలేయడం కాకుండా అవి మహావృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షణ బాధ్యతలను టాటా గ్రూప్ పర్యవేక్షిస్తోంది.

**ఎక్కడ నాటుతున్నారు?**

బీసీసీఐ కేవలం ఏదో ఒక ఖాళీ ప్రదేశంలో కాకుండా ప్రణాళికాబద్ధంగా ఈ ప్లాంటేషన్ చేపడుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రికెట్ అకాడమీలు, శిక్షణా కేంద్రాలు, స్టేడియాల పరిసరాలు..ఎంపిక చేసిన నర్సరీలలో ఈ పచ్చదనం విస్తరిస్తోంది. ఇది భవిష్యత్ క్రీడాకారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే కాకుండా, క్రీడా మైదానాల చుట్టూ ఉండే వేడిని తగ్గించడానికి తోడ్పడుతుంది. క్రికెట్ కేవలం ఆట మాత్రమే కాదు..అది కోట్ల మందిని ప్రభావితం చేసే సాధనం. ఆ ప్రభావాన్ని పర్యావరణ మార్పు కోసం వాడటం అభినందనీయం.

**ప్రపంచానికే ఆదర్శం**

ప్రపంచవ్యాప్తంగా ఎన్నో లీగ్‌లు బిగ్ బాష్, పిఎస్ఎల్, సిపిఎల్ జరుగుతున్నప్పటికీ పర్యావరణాన్ని క్రీడతో ఇంత వినూత్నంగా అనుసంధానం చేసిన తొలి బోర్డుగా బీసీసీఐ చరిత్ర సృష్టించింది. మైదానంలో పడే ప్రతి డాట్ బాల్ ఇప్పుడు అభిమానులకు కేవలం వికెట్ లేదా పరుగు నియంత్రణగా మాత్రమే కాకుండా పచ్చని భవిష్యత్తుకు వేస్తున్న పునాదిగా కనిపిస్తోంది.సిక్సర్ల మోతతో మార్మోగే ఐపీఎల్ స్టేడియంలలో ఒక బౌలర్ వేసే డాట్ బాల్ ప్రకృతి మాతకు ఊపిరిని ఇస్తోంది. బీసీసీఐ , టాటా గ్రూప్ సంయుక్తంగా సాగిస్తున్న ఈ 'గ్రీన్ మిషన్' క్రీడలు కేవలం వినోదానికే పరిమితం కాదని, అవి సామాజిక బాధ్యతను కూడా మోయగలవని నిరూపిస్తోంది. పచ్చని చెట్ల నీడలో రేపటి క్రికెట్ మరింత పరిమళించాలని ఆశిద్దాం!

# విజయ్ కేబినెట్ లో డిప్యూటీ సీఎంలు ఎంత మంది ?

తమిళనాడు రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ 118 టీవీకేని తెగ కలవరపెడుతోంది. ఆ నంబర్ ని సాధించడానికి టీవీకే నేతలు అంతా తమ ప్రయత్నాలలో వారు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మద్దతు సాధించిన టీవీకే నేతలు వామపక్షాలు ఇతర చిన్న పార్టీల నేతలతో సంప్రదిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న అన్నా డీఎంకేని చీల్చే కార్యక్రమం కూడా సాగుతోంది అని అంటున్నారు.

**రెండాకులు చీలిక :**

అన్నా డీఎంకే గుర్తు రెండాకులు. ఇపుడు ఆ రెండాకులలో భారీ చీలిక వచ్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చిన్న పార్టీల మద్దతు ఎంత లభించినా కూడా కనీసంగా మరో పాతిక మంది ఎమ్మెల్యేలు అయినా మ్యాజిక్ ఫిగర్ కంటే ఎక్కువ ఉంటేనే ప్రభుత్వానికి రాజకీయ సుస్థిరత వస్తుందని భావిస్తున్న టీవీకే నేతలు ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నారు అని తెలుస్తోంది. దీంతో అన్నాడీఎంకేలో ఒక భారీ చీలిక రాబోతోంది అని అంటున్నారు. ఒక సీనియర్ నేత సారధ్యంలో పాతిక మంది దాకా ఎమ్మెల్యేలు బయటకు వచ్చి టీవీకేకు మద్దతు ప్రకటిస్తారని అంటున్నారు.

**ఉప ముఖ్యమంత్రి ఆఫర్ :**

ఇక అన్నా డీఎంకేలో 28 మంది ఎమ్మెల్యేలతో టీవీకేకు మద్దతు పలికితే సీనియర్ నాయకుడు సీవీ షణ్ముగంకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారని ప్రచారం సాగుతోంది. అంతే కాదు ముఖ్యమైన శాఖలు కూడా అన్నా డీఎంకే నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు ఇస్తారని అంటున్నారు. ఈ మేరకు అన్నా డీఎంకేలోని 28 ఎమ్మెల్యేల మద్దతు కూడగడుతున్న సీవీ షణ్ముగంతో టీవీకే ముఖ్య నేతలు చర్చలు జరుపుతున్నారని అంటున్నారు. ఇక అన్నా డీఎంకేలోని ఈ చీలిక వర్గం నేతలు అంతా పాండిచ్చేరిలోని ఒక ప్రైవేట్ రిసార్టులో క్యాంప్ గా ఉన్నారు అని అంటున్నారు. గతంలోనే అన్నా డీఎంకే నుంచి బయటకు వచ్చి టీవీకేలో చేరిన సీనియర్ నేత మాజీ మంత్రి కేఏ సెంగోటయన్ కూడా ఈ చర్చలలో ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు చెబుతున్నారు.

**పళనిస్వామికి షాక్ :**

మరో వైపు అన్నా డీఎంకేలోని మొత్తం 51 మంది ఎమ్మెల్యేలను ఏకతాటి మీద ఉంచేందుకు మాజీ సీఎం అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ఆపసోపాలు పడుతున్నారు. పార్టీ రెండోసారి కూడా ఓటమి పాలు కావడంతో సీనియర్లు ఆయన మాట వినేందుకు సుముఖంగా లేరని అంటున్నారు. అందులో ముఖ్య నేత సీనియర్ నాయకుడు సీవీ షణ్ముగం అయితే పార్టీని చీల్చి అయినా పెద్ద నంబర్ నే తీసుకుని టీవీకేకు మద్దతుగా నిలవాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఆయనతో పాటు మరో సీనియర్ అన్నా డీఎంకే నాయకుడు ఓఎస్ మణియన్ వంటి వారు కూడా టీవీకే సంకీర్ణ ప్రభుత్వంలో చేరి కీలక పదవులు అందుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారుఇ.

**కాంగ్రెస్ కి కూడానా :**

మరో వైపు అయిదుగురు ఎమ్మెల్యేల బలం ఉన్న కాంగ్రెస్ కి కూడా ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. ఇలా మద్దతు ఇచ్చిన పార్టీలు ఉప ముఖ్యమంత్రి పదవి మీద కీలక మంత్రిత్వ శాఖల మీద గురి పెడుతూండడంతో ఈ పంచాయతీ ఎపుడు తెగుతుంది. టీవీకేకు చివరికి మిగిలేవి ఎన్ని మంత్రి పదవులు అసలు ఎంత మందికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది అన్నది అయితే ఇప్పటికి అయితే అతి పెద్ద చర్చగా ఉంది.



# వేసవిలో బొప్పాయి తింటే..!


బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయిలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారం సమయంలో బొప్పాయి పండును తినడం ఉత్తమం. ఇది రోజంతా జీర్ణవ్యవస్థలో సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, బొప్పాయి ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది కాబట్టి, రాత్రిపూట కూడా తినవచ్చు. కానీ భోజనం తర్వాత కనీసం 3 నుంచి 4 గంటల వరకు పండ్లు తినకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే భోజనం చేసిన వెంటనే తినడం వల్ల జీర్ణవ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అల్పాహారంగా బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. కడుపును తేలికగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి శక్తి లభిస్తుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలోనూ సహాయపడుతుంది.

# వ్యాయామం చేయకుండానే బరువు తగ్గొచ్చు!



నేటి కాలంలో చక్కెర లేనిదే మన రోజు గడవదు. ఉదయం తాగే టీ, కాఫీ నుంచి రాత్రి తినే స్వీట్ల వరకు ప్రతి దాంట్లోనూ పంచదార ఒక అంతర్భాగమైపోయింది. అయితే, ఈ తీపి పదార్థాలు శరీరానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అధిక బరువు, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు మరియు దంత క్షయానికి చక్కెర ప్రధాన కారణం. మరి కేవలం ఆహారంలో చక్కెరను పక్కన పెడితే ఎంత బరువు తగ్గొచ్చో తెలుసా? బరువు తగ్గాలని కఠినమైన వర్కౌట్లు చేస్తున్నా ఫలితం రావడం లేదా? అయితే మీరు తీసుకునే తీపి పదార్థాలపై ఒక్కసారి కన్నేయండి. డాక్టర్ సుధీర్ కుమార్ ఒక 40 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుని ఈ లెక్కలు వివరించారు. కేవలం పైన చెప్పిన ఆహార పదార్థాలను మానేయడం ద్వారా, సదరు వ్యక్తి నెలకు సుమారు 1.5 కిలోల బరువు తగ్గుతారని డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఏ విధమైన కొత్త వ్యాయామాలు చేయకుండానే ఏడాదికి సుమారు 18 కిలోల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. లిక్విడ్ క్యాలరీల (సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్) వల్ల కడుపు నిండిన అనుభూతి కలగదు. వీటిని చాలా త్వరగా తాగేయొచ్చు, దీనివల్ల మనం తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి ఇస్తాం. అందుకే ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్ మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమవుతున్నాయి. బయట దొరికే ఆహార పదార్థాలు కొనేముందు వాటిపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్ చదవండి. సాధ్యమైనంత వరకు సహజమైన పండ్లనే తినండి, రసాలు కాదు.చక్కెరను తగ్గించడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవల్స్ కూడా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. చక్కెరను మానేయడం అనేది కేవలం బరువు తగ్గడానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ముఖ్యం. అయితే ఈ లెక్కలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కాబట్టి మీ వయస్సు, ఆరోగ్య స్థితిని బట్టి సరైన డైట్ ప్లాన్ కోసం నిపుణులను సంప్రదించడం మంచిది.

# ఉల్లిగడ్డ పొట్టులో ఉన్న లాభాలు..!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

# మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అలా కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావిస్తే మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయితే మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపోయే సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం.. మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల పాటు తీసుకునే చిన్న నిద్ర మెదడుకు ఎంతో విశ్రాంతినిస్తుంది. చిన్న విశ్రాంతి వల్ల పని సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వారికి లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్‌లా పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా ఉత్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే: మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దాటితే మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట కంటే ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువుగా అనిపించడం వంటి సమస్యలు వస్తాయి. మధ్యాహ్నం ఎక్కువసేపు నిద్రపోతే రాత్రిపూట నిద్ర పట్టడం కష్టమవుతుంది. ఇది మీ జీవక్రియను దెబ్బతీస్తుంది. ఇది అలవాటుగా మారితే శారీరక శ్రమ తగ్గి, క్రమంగా సోమరితనం పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉండాలంటే రాత్రిపూట నాణ్యమైన నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోవాలి. పడుకునే ముందు మొబైల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలి. రాత్రిపూట తక్కువగా, తేలికగా ఉండే ఆహారం తీసుకోవాలి. కెఫీన్ వాడకం తగ్గించాలి. పడకగది ప్రశాంతంగా, వెలుతురు లేకుండా చూసుకోవాలి. మధ్యాహ్నం నిద్రపోవాలి అనుకుంటే కేవలం 20-40 నిమిషాలకే పరిమితం అవ్వండి. అది మీ శరీర అవసరాలకు అనుగుణంగా ఉండాలి తప్ప, నిద్రనే ఒక వ్యసనంగా మార్చుకోకూడదని గుర్తుంచుకోండి.

# పాట్ కమిన్స్‌కు రూ.113 కోట్ల భారీ ఆఫర్.. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు క్రికెట్ ఆస్ట్రేలియా చెక్!

- ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్‌కు భారీ ఆఫర్
- దేశం తరపున ఆడేందుకు సుమారు రూ.113 కోట్ల కాంట్రాక్ట్
- ఫ్రాంచైజీ లీగ్స్ ఆఫర్ల నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయం
- ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ కెప్టెన్‌గా జట్టుకు అగ్రస్థానం
- పంజాబ్‌పై విజయం అనంతరం జట్టు ప్రదర్శనపై కమిన్స్ ప్రశంసలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా టెస్ట్, వన్డే కెప్టెన్ పాట్ కమిన్స్‌ను తమతోనే అట్టిపెట్టుకునేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) కనీవినీ ఎరుగని రీతిలో భారీ కాంట్రాక్ట్‌ను ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌కు ప్రాధాన్యతనిస్తూ, దేశం తరపున ఆడేందుకు గాను కమిన్స్‌కు మూడేళ్ల కాలానికి 12 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 113 కోట్లు) దీర్ఘకాలిక ఒప్పందాన్ని ఆఫర్ చేసినట్లు సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ తన కథనంలో పేర్కొంది. దీని ప్రకారం కమిన్స్ ఏడాదికి 4 మిలియన్ డాలర్లు సంపాదించనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా తమ ఫ్రాంచైజీ తరపున టీ20 లీగ్స్‌లో ఆడేందుకు గాను, ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీ సుమారు 10 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల (సుమారు రూ.62.22కోట్లు) ఆఫర్ ఇచ్చిందన్న వార్తల నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం కమిన్స్ ఆడే మ్యాచ్‌ల సంఖ్యతో సంబంధం లేకుండా ఈ భారీ మొత్తం అందుతుంది. ఈ విషయంపై క్రికెట్ ఆస్ట్రేలియా హెడ్ ఆఫ్ క్రికెట్ జేమ్స్ ఆల్సాప్ మాట్లాడుతూ.. "కమిన్స్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లకు దీర్ఘకాలిక భద్రత కల్పించడం మా బాధ్యత. పాట్, జోష్ హేజిల్‌వుడ్ వంటి మల్టీ-ఫార్మాట్ ప్లేయర్లకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. వారిని ఆస్ట్రేలియా క్రికెట్‌కు కట్టుబడి ఉండేలా చూడటం మా ప్రధాన లక్ష్యం" అని వివరించారు.

అంతర్జాతీయ క్రికెట్‌లో కమిన్స్ భవిష్యత్తుపై ఇలాంటి చర్చ జరుగుతుండగానే, ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా అద్భుతంగా రాణిస్తున్నాడు. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సన్‌రైజర్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో అద్భుత బౌలింగ్‌తో రాణించిన కమిన్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. విజయం అనంతరం కమిన్స్ మాట్లాడుతూ.. "మా ప్రదర్శన చాలా సమర్థవంతంగా ఉంది. బ్యాటర్లు అద్భుతమైన స్కోరు అందించారు. పంజాబ్ వంటి బలమైన జట్టుపై రెండోసారి బౌలింగ్ చేసి గెలవడం సులభం కాదు. కానీ మా బౌలర్లు చాలా చక్కగా రాణించారు" అని జట్టును ప్రశంసించాడు.

# ముంబై ఇండియన్స్‌కు డబుల్ షాక్.. కెప్టెన్, వైస్ కెప్టెన్ దూరం!

- పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్
- మిగిలిన నాలుగు మ్యాచ్‌లు గెలిస్తేనే ప్లే ఆఫ్స్ ఆశలు
- ఆర్సీబీతో కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో కెప్టెన్సీ సంక్షోభం
- పాండ్యా, సూర్య అందుబాటులో లేకుంటే రోహిత్‌కు కెప్టెన్సీ?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ ఆశలు నిలబెట్టుకోవడానికి తీవ్రంగా పోరాడుతున్న ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో నిలిచి కష్టాల్లో ఉన్న జట్టుకు ఇప్పుడు కెప్టెన్సీ సంక్షోభం పట్టుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరగనున్న కీలక మ్యాచ్ కోసం రాయ్‌పూర్‌కు వెళ్లిన జట్టు మొదటి బృందంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. వెన్నునొప్పితో బాధపడుతున్న హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన గత మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు మే 10న ఆర్సీబీతో జరగనున్న చావో రేవో మ్యాచ్‌కు కూడా అతను అందుబాటులో ఉండటంపై సందేహాలు నెలకొన్నాయి. ముంబై నుంచి రాయ్‌పూర్‌కు వెళ్లిన తొలి బృందంలో హార్దిక్ లేడు. మరోవైపు, గత మ్యాచ్‌లో జట్టును నడిపించిన సూర్యకుమార్ యాదవ్ కూడా తొలి బృందంలో ప్రయాణించలేదు.

ఈ పరిస్థితుల్లో ఒకవేళ హార్దిక్, సూర్యకుమార్ ఇద్దరూ అందుబాటులో లేకపోతే, ఆర్సీబీతో మ్యాచ్‌కు రోహిత్ శర్మ మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడా? అనే చర్చ మొదలైంది. రోహిత్ శర్మ ఇప్పటికే తొలి బృందంతో పాటు రాయ్‌పూర్‌కు చేరుకున్నాడు. అయితే, మ్యాచ్‌కు ఇంకా సమయం ఉండటం, ముంబై-రాయ్‌పూర్ మధ్య విమాన సర్వీసులు తక్కువగా ఉండటంతో ఆటగాళ్లు వేర్వేరు బృందాలుగా వెళ్తున్నారని జట్టు వర్గాలు చెబుతున్నాయి.

ఈ సీజన్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలు సాధించి, 6 పాయింట్లతో ఉన్న ముంబై.. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే మిగిలిన నాలుగు మ్యాచ్‌లలోనూ తప్పక గెలవాలి. హార్దిక్ గాయంపై ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ "అతడికి వెన్నునొప్పి ఉందని ఈ మధ్యాహ్నమే నాకు తెలిసింది. గాయం తీవ్రతపై నాకు పూర్తి సమాచారం లేదు. కానీ, త్వరలోనే అతను మాతో కలుస్తాడని ఆశిస్తున్నాను" అని వివరించాడు.

# మార్ష్ విధ్వంసక సెంచరీ, పంత్ మెరుపులు.. ఆర్సీబీ ముందు భారీ లక్ష్యం

- లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్ల విధ్వంసం
- మిచెల్ మార్ష్ 56 బంతుల్లోనే 111 పరుగులతో అద్భుత సెంచరీ
- చివర్లో 10 బంతుల్లో 32 పరుగులతో మెరిసిన రిషభ్ పంత్
- వర్షం కారణంగా మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదింపు
- డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం ఆర్సీబీ ముందు 213 పరుగుల భారీ లక్ష్యం
- ఛేజింగ్ లో కోహ్లీ డకౌట్




**హైదరాబాద్ పెన్ పవర్:** కీలక మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో (ఆర్సీబీ) జరుగుతున్న మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ (111) అద్భుత సెంచరీతో కదం తొక్కడంతో లక్నో జట్టు భారీ స్కోరు సాధించింది. వర్షం కారణంగా 19 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో లక్నో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. లక్నోలోని ఏకానా స్టేడియంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీ నిర్ణయం బెడిసికొట్టింది. ఆది నుంచే దూకుడుగా ఆడిన మిచెల్ మార్ష్, ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 56 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్సర్లతో 111 పరుగులు చేసి లక్నోకు భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు. మరోవైపు, ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (17) నెమ్మదిగా ఆడాడు.

మార్ష్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ (38) కూడా తనదైన శైలిలో రాణించాడు. ఇక చివర్లో కెప్టెన్ రిషభ్ పంత్ మెరుపు ఇన్నింగ్స్ తో చెలరేగాడు. కేవలం 10 బంతులు ఎదుర్కొన్న పంత్.. 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో లక్నో స్కోరు 200 పరుగులు దాటింది. ఆర్సీబీ బౌలర్లలో హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్య, రసిఖ్ సలామ్ తలో వికెట్ పడగొట్టారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆర్సీబీ ముందు 19 ఓవర్లలో 213 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది.

**భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి డబుల్ షాక్.. డకౌటైన కోహ్లీ!**

భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీ ఆదిలోనే కష్టాల్లో పడింది. వర్షం కారణంగా 19 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో, డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆర్సీబీ ముందు 213 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది. ఈ ఛేదనలో బెంగళూరు 1.4 ఓవర్లలోనే కేవలం 10 పరుగులు చేసి రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఆర్సీబీకి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్ జాకబ్ బెతెల్ (4) మహమ్మద్ షమీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ వెంటనే, ప్రిన్స్ యాదవ్ వేసిన రెండో ఓవర్లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (0) రెండు బంతులు మాత్రమే ఆడి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కోహ్లీ డకౌట్‌గా వెనుదిరగడంతో ఆర్సీబీ శిబిరంలో నిరాశ ఆవరించింది. ప్రస్తుతం క్రీజులో దేవదత్ పడిక్కల్ (0), కెప్టెన్ రజత్ పటీదార్ (1) ఉన్నారు. భారీ లక్ష్యాన్ని ఛేదించాలంటే మిగిలిన బ్యాటర్లు అసాధారణ రీతిలో రాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

# నట వారసురాలు సింగిలే అంటున్నా మింగిలే!


టెలివిజన్ స్టార్ నటి శ్వేతా తివారీ నట వారసురాలిగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన పాలక్ తివారీ ప్రస్తుతం తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాలతోనే సోషల్ మీడియాలో ఎక్కువగా లైమ్‌లైట్‌లో ఉంటోంది. తన అందచందాలతో కుర్రకారును ఆకట్టుకుంటున్న ఈ బ్యూటీ తాజాగా తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సింగిల్‌గా ఉన్నానని పాలక్ చెబుతున్నా.. బయట జరుగుతున్న ప్రచారం మాత్రం అందుకు భిన్నంగా ఉండటంతో నెటిజన్లు ఆసక్తికర చర్చ మొదలుపెట్టారు.

ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అల్లాబాడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాలక్ తివారీ తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తాను ప్రస్తుతం -సింగిల్-గానే ఉన్నానని స్పష్టంగా వెల్లడించారు. అయితే సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో పాలక్ ప్రేమలో ఉన్నట్లు గత కొంతకాలంగా బాలీవుడ్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. పలుమార్లు వీరిద్దరూ జంటగా కెమెరా కంటికి చిక్కినా పాలక్ మాత్రం తనకు ఎవరితోనూ మొహబ్బత్ లేదని చెప్పడం గమనార్హం.



సప్తమి గౌడ సాంప్రదాయ లుక్‌లో అద్భుతంగా, దేశవ్యాప్తంగా హృదయాలను గెలుచుకుంది

పాలక్ చేసిన ఈ -సింగిల్- కామెంట్ సోషల్ మీడియా సెలబ్రిటీ ఓరీని కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. ఆమె ఇంటర్వ్యూ క్లిప్‌పై ఓరీ స్పందిస్తూ..-ఆమె సింగిలా???- అంటూ పెట్టిన కామెంట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతంలో పాలక్, ఓరీల మధ్య జరిగిన వాట్సాప్ చాట్స్ లీక్ అయ్యి పెద్ద దుమారమే రేపాయి. ముఖ్యంగా సారా అలీ ఖాన్ ప్రస్తావన ఉన్న ఆ చాట్స్



కారణంగా వీరి మధ్య కొంత విభేదాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఇప్పుడు మళ్ళీ ఓరీ స్పందించడం పబ్లిసిటీ స్టంట్ అని కొందరు భావిస్తున్నారు.

ఇటీవల పాలక్ రణవీర్ అల్లాబాడియాతో ముచ్చటించారు. తన టీనేజ్ రోజుల్లో మాజీ ప్రియుడితో జరిగిన చిన్న చిన్న గొడవలు, బస్సు మిస్సయిన సందర్భాల గురించి పాలక్ సరదాగా చెప్పుకొచ్చారు. తన వృత్తిపరమైన సినిమా విశేషాల కంటే... రిలేషన్‌షిప్ స్టేటస్ .. ఓరీ చేసిన రియాక్షన్‌పైనే సోషల్ మీడియాలో ఎక్కువగా చర్చ సాగుతోంది.

మరోవైపు పాలక్ నటించిన తాజా చిత్రం -లుఖే- సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సిరీస్ లో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో పాలక్ నటించింది. తన తల్లి శ్వేతా తివారీ మాదిరిగానే నటనలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్న పాలక్ ఇలాంటి గాసిప్స్.. వైరల్ వార్తలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. ఇబ్రహీం అలీ ఖాన్‌తో డేటింగ్ వార్తలకు పాలక్ సమాధానం నేను సింగిలే. కానీ భవిష్యత్తులో ఈ పటౌడీ వారసుడితో బంధం ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

పలక్ తివారీ ఒక ప్రముఖ టాలీవుడ్ నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టబోతున్నట్లు గతంలో కథనాలొచ్చాయి. ముఖ్యంగా ఒక యువ స్టార్ హీరో సరసన ఆమెను కథానాయికగా ఎంపిక చేసేందుకు చర్చలు జరుగుతున్నట్లు ప్రచారమైనా ఆ తర్వాత దానికి సంబంధించిన అప్ డేట్ రాలేదు. రవీనా టాండన్ నటవారసురాలు రాషా తడానీ తర్వాత శ్వేతాతివారీ గారాల పుత్రిక టాలీవుడ్ లో డెబ్యూ ఇవ్వడానికి కొంత సమయం పట్టొచ్చు.

శ్రద్ధా దాస్ చీర అందం సోషల్ మీడియా అభిమానులను కట్టిపడేసింది



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965